Lanka Dahanam

A DRAMA IN FIVE ACTS.

BY

D. SEETHARAMA ROW

AND

PUBLISHED BY

KURUKURI SUBBA ROW,

Book-seller & Publisher,

BHIMADOL, Kistna Dt.

THIRD EDITION 1,000 COPIES.

SCAPE & COMPANY,

RUBBER STAMP MAKERS & PRINTERS &c.

COCANADA.

1922.



హరికథలు.

శ్రీ. బాలాజీదాసుగారివి.

గయోపాఖ్యానం	0-8
కుశలవవిజయం	0-8
దయాకరవిజయం	0 8
రుక్మాంగద ఏకాదశీమహాత్మ్యం	0 8
నలచరిత్ర	0-8
జయప్రదాదేవిచరిత్ర	0-8
శ్రీశంకరవిజయం	0 8
ప్రియంవదాచరిత్ర	0-6
[illegible]దాసుచరిత్ర	0-6
ద్రౌపదీమానసంరక్షణ	0-6
పురందరదాసుచరిత్ర	0-6
కుచేలోపాఖ్యానం	0-6
హరికథాతిహాసమంజరి	0-6
హరికథేతిహాసమంజరి పార్ట్ 2	0-6
భద్రాచలరామదాసు	0-6
కబీరుదాసుచరిత్ర }	1-0
[illegible]వాంఛితవి }	
సీతాకల్యాణం	1-4

నారాయణదాసు గారిచే రచించినవి.

జానకీశపథం	1 4
[illegible]	0-14
[illegible]	0-14
[illegible]	0-8
[illegible]	0-14
	0-8
	0-8
[illegible]గ్రవలం	0-8
	0-8
	0-8

కుశలాయకం	0-6
లంకాయాగం	0-2
మంగళహారతులు (స్వరముతో)	0-8
డిటో స్వరములేనిది	0-4
ద్రౌపదీపరిణయం	0-12
శ్రీరామాంజనేయం	0-12
సంగీతజగన్మోహిని పా॥ ౧॥	0-12
సంగీతపద్మిని డిటో	0-10
సంగీతశ్రీకృష్ణనిర్యాణం	0-8
ఉదయపాండం	0-10
కల్యాణపాండం	0 12
ప్రతిజ్ఞాపాండం	0-12
ప్రవాసపాండం	0 12
పట్టాభిషేకపాండం	0-12

ఈ అయిదు నాటకములు [illegible] తయి విపులముగా వ్రాయబడినవి [illegible] అయిదుపుస్తకములు [illegible] కొనినవారికి మూడురూపాయలుమాత్రమే.

దమయంతీజయపాల్	0-8
గు[illegible] కా[illegible]	0-12
[illegible]	1-0
తిలకుమహారాజా నాటకం	1 0
గాంధీవిజయ నాటకం	1-0
మోహినీమనోహరం	0-12
కలభాషిణి	0-12
ప్రహ్లాద మో॥ హా॥	1-0
ద్రౌపదీవస్త్రాపహరణం	1-0
తిలకుమహారాజాజీవితం	0-3
స్వరాజ్యగీతామృతం	0-4
శ్రీనివాసకల్యాణం	0-8

శ్రీ

లంకాదహనము.

(సీతాన్వేషణము.)

అయిదంకముల నాటకము,

ద్రోణంరాజు సీతారామారావు విరచితము.

ఇందలి కీర్తనలు


అల్లక చంద్రశేఖరంగారిచే

రచియింపబడినవి.


భీమడోలు కాపురస్థులు బుక్కుసెల్లరు

కురుకూరి సుబ్బారావుచే

ప్రచురింపబడియె.



మూడవ కూర్పు 1000 ప్రతులు.



కాకినాడ.

స్కేప్ అండు కో., కె. సుబ్బారాయుడు బ్రదర్సువారివలన

ముద్రితము.

1922

[వెల రు 0—10—0.

ఇందువచ్చు పాత్రలు.



శ్రీరాముడు.

లక్ష్మణుడు.

జటాయువు.

సుగ్రీవుడు.

వాలి.

హనుమంతుడు.

రావణుడు.

విభీషణుడు.

విప్రజిత్తు, విరూపాక్షు, ధూమ్రాక్షు, మందపాలకులు. } రావణుని సేవకులు.

"స్త్రీలు."


సీత:—రాముని భార్య.

రుమ:—సుగ్రీవుని భార్య.

తార:—వాలి భార్య.

లంకిణి:—రాక్షసి.





శ్రీ

లంకాదహనము.

[సీతాన్వేషణము]

ప్రథమాంకము.

రంగము:—అరణ్యము.

[శ్రీరామలక్ష్మణులు ప్రవేశము]

రాము—2 అనుబంధము.

తమ్ముడా లక్ష్మణా! నేడేలనో యెన్నడదరని యెడమకన్నదరు చున్నయది. మనంబపరిమిత పరితాపంబొందు చున్నయది. సీతజాడో కింతయైన గానరాకుండె. అయ్యో! నాకిప్పుడేమి దోచకుండె.

తే. గీ. పూర్వజన్మంబునందు నే పొలతిగూడు
పతినిగఱుమాయచే నెడ బాపినాను
యట్టిఫలమును నేనిప్పు డందుచుంటి
ధాతవ్రాతను దప్పింప దరమెజగతి.

(సీతనుద్దేశించి) హాసీతా! భువనపూతా! ఎందుబోతివి! నీవు గనపడకుండిన నాజన్మవ్యర్థముకదా.

మ. వనితా ప్రాణవిభున్ రఘూద్వహు నిబ్బంగిన్ విడంజాలి యే
వనమందుంటివొ లేక యెల్లగితో బ్రాణేశుచిత్తంబునన్
గననేమూలలనుడాగితో యిపుడు వేగన్ వచ్చి నాయార్తినిన్
గనిబ్రోవందల బూనగదవె సత్కారుణ్యసంధాయివై.

రమణీ యింకను నాయెడల నీకు సంశయమా.

తే. గీ. రాముహృదయమెరుగుదువు । రామనీవు
నీదుహృదయంబెరుంగుదు । నేనుకాంత
యింకశోధింపగానేల । శంకదక్కి
పాణివిభుగాంచ నేతెంచు । పద్మగంధి.

లక్ష్మ—అన్నగారు సీతావియోగసంజనిత దుస్తరదుఃఖాంభోధిని గూలినారు. ఈసమయంబున నీతని నెట్లూరడింతు. అక్కటా! నాకేమార్గంబును దోచకున్నయది (రామునిసమీపించిప్రకాశముగా)

3 అనుబంధము.

సహజధైర్యచిత్తుండవైన నీవేలీతిమూరక దీనునికైవడి మానము చెడి వగవ నే నేమనగలను. సర్వజ్ఞులరు మీ రెఱుంగనిదేమున్నది.

రాము—తమ్ముడా! నేనేమని వచింతును. ఆజానకి నాతో గలసియుండెనేని యీయరణ్యంబు నాకువనంబుగను, పర్ణకుటీరములు సౌధంబులుగను, కందమూలఫలంబులు పంచభక్ష్య పరమాన్నంబులుగను దోచుచుండెడివి. ఇప్పుడదేమో నాచిత్తమెల్లను దత్తరించుచు నాకేమియు దోచకుండె. వనవృక్షముల సీతజాడ నడిగి తెలిసికొనియెద (ప్రకాశముగా) ఓవనవృక్షములారా.

సీ. ఘనసారభూజంబ । కానవే నీవంటి
గంధంబుకల యట్టి । కరటియాన
కదళికాతరురాజ । కానవేనీయట్టి
మెఱుగుబెందొడలమా । మీననేత్రి
విలసిల్లు చంపక । వృక్షంబ కానవే
లలినీదు పుష్పవి । లాసనాస
కమనీయలతనీవు । కానవేనీయట్టి
నగములు । శోభిల్లు కంబుకంఠి

గీ. క్రముకధరణీ రుహాధీశ ! కానవయ్య
నీఫలస్ఫూర్తి కంఠంబు ! నీలవేణి
కళికలనుమించునవ కుంద ! కానవమ్మ
నీదుకోరక నిభదంత ! నీరజాస్య.

అయ్యో ! ఈవృక్షములలో నొక్కటియు మాటాడదయ్యెహాసీతా !

4 అనుబంధము.

హాసీతా ! వసితాజన విఖ్యాతా ! జనకజాతా !

లక్ష్మ—అగ్రజా !

తే. గీ. వంతగూలగనేల యా ! యింతికొరకు
నరయుదమువన ప్రాంతంబు ! లందునామె
గానుపింపకయున్న మా ! ర్గంబునొందు
జూడమామీద దప్పక ! శుభచరిత్రి.

రాము—తమ్ముడా ! నీకొక్కటి జెప్పెద నాలకింపుము.

ఉ. ఏవనికేగుదెంచు నెడ ! నింటనునుండగ లేనటంచు స
ద్భావముతోడ బల్కి ఘన ! భాగ్యములెల్ల బరిత్యజించి నా
తోవనికేగుదెంచు నన ! శ్రేయజపత్రి విశాలనేత్రి సీ
తావనితాలలామకయి ! తాపముసందక యుండనేర్తునే.

అయ్యో ! నేనింక ఆయన్నుల మిన్నను కన్నులార జూడగల్గుదునా ! నన్నన్వేషింప నెన్నియిడుమలు బడుచున్నదో లేక యీయడవులయందు నడువలేక యేమూలబడియున్నదో యేదనుజుని మాయలో జిక్కినదో. ఉన్నదో. లేదో హా. హా.

లక్ష్మ—అన్నయ్యా ! చింతిలకుము. సర్వలోకమాతయగు సీతామహాదేవికెట్టి యాపదయు సంభవించియుండదు గాని యేదనుజమాయయందు బడియున్నదో యని మాత్రము నాకును సందియము గల్గుచున్నయది. అదియే నిజమయ్యెనేని.

[కోపముతో]

ఉ. చించెద దైత్యసంఘముల ♦ చిందఱవందఱజేసి బ్రహ్మబా
ధించెదలోకపాలకుల ♦ ద్రెళ్ళగనేసెద భూతలంబు గ్ర
క్కించెద శైలజాలముల గీ ♦ టడగించెద భూమి నందఱ
గాంచెదదల్లడిల్లకును ♦ కంజహితాన్వయ వార్ధిచంద్రమా.

కావున మనమింక సత్వరముగ నరుగవలెను.

రాము — మంచిది. (అనిముందుకు నడుచును)

లక్ష్మ — అన్నయ్యా ! అటుచూడుడు. వాడెవడో యొక దను జునివలెనున్నాడు. సీతాదేవి నపహరించి, మనము వచ్చుచుండుట జూచి యేమియు నెఱుంగని వానివలె మౌనమును దాల్చి యచ్చట బండుకొని యున్నాడు.

(బాణమును సవరించుకొని)

అగ్రజా ! శ్రీరామచంద్రా ! సెలవైనచో

తే. గీ. శరముసంధించి యిప్పుడా ♦ సురవిరోధ
దునుమువాడను జూడుమీ ♦ దోర్బలమున

రాము — వలదుతమ్ముడా యతడు ♦ దేవారికాడు
వానిసంగతి నరయంగ ♦ వలయుమనము.

(పడియున్న జటాయువునుసమీపించి)

శ్రీరా — (జటాయువును సమీపించి) తమ్ముడా ! ఈతఁడె వ్వఁడో యొక పతంగేంద్రుఁడు విగతపక్షుండై నేలఁబడి మూర్ఛిల్లియున్నాఁడు. పాపమీందులకు గారణమేమైయుండునో ! (జటాయువుచేయి బట్టుకొనిచూచి) శరీరంబును బ్రాణములుమాత్రమున్నవి. నెమ్మదిగాఁ బిలచెదను. (జటాయువు శరీరముపై జేయివైచి) ఓయీ ! నీవెవ్వరవు? నీకేల యిట్టిదశ వచ్చినది ? మేము రామలక్ష్మణులము. నీ దుర్గతికి గారణంబు జెప్పితివేని తగునుపచారము సేయ బ్రయత్నించెదము.

జటా — (కన్నులు విప్పిచూచి) ఏమి ! మీరు రామలక్ష్మణులా ! దశరథపుత్రులేనా ?

శ్రీరా — అవును.

జటా — నాభాగ్యవశమున మిమ్ములం జూడగంటిని. మీకొఱకే ప్రాణంబులు నిల్పియుంటిని. శ్రీరామలక్ష్మణులారా ! రఘుకుల సంజాతులారా ! నేను పతంగకులనాథుండను. జటాయువనువాడను. మీతండ్రికెంతయుగూర్చు సఖుండను. రామా ! నేనీవనంబున విహరింపుచుండ, లంకాపురాధినాథుండగు రావణుం డొక్కవనితను రథముపైం బెట్టుకొని బోవుచుండెను. ఆరథంబుపై వేటకానికిజిక్కిన కురంగంబు చందంబుననున్న యాకాంత యరణ్యంబౌతయుం బ్రతిధ్వని యిచ్చునట్లు,

శా. హా! కాకుత్స్థకులాబ్ధిచంద్ర! రఘురామా! రామభూమీశ్వరా
లోకోపద్రవదైత్యవంశదహనా లోకేశ్వరా! నేడు ర
క్షోకాంతుండిటునీవులేనపుడునన్ గొంపోవుచున్నాడు రా
వే? కారుణ్యముజూపవే! యసురునిన్ వేగూల్పవేచంపవే.

అని విలాపింప నేనది విని యామె నీభార్యయని గ్రహించికడురయంబునం బోయి రావణుని యరదంబున కడ్డుపడి వానితో ఘోరసంగ్రామమొనర్చితిని. తుదకు రావణుండు నన్ను విగతపక్షునిగాజేసి సీతాదేవిం దోడ్కొనిలంకాపురాభిముఖుండై పోయెను. నాశరీరమంతయు నొచ్చుచున్నది. నీకీవార్త వినిపించుటకే జీవించితిని. ఇంక నామేనం బ్రాణంబులుండవు. నేను మరణించెదనని చింతింపనుకాని.

తే. గీ. భవ్యగుణుడైన జనకభూపాలుపుత్రి
దశరథునికోడలును నీదు తన్వియువగు
సీత లోకైకమాత యా చెనటిచేత
జిక్క విడిపింపలేదంచుం జింతపడుదు.

శ్రీరా — పక్షీంద్రా! కాలగతి నెవ్వరు తప్పింపగలరు? ఉపకారమునకు బోయిన నపకార మెదురయ్యె ననుమాట నేడు సత్యమైనది. నిర్ణిమిత్తముగ మాకొఱకు రావణునితో ఘోర సంగ్రామ మాచరించి యిట్లయితివి. నీయుపకారము మేమెన్నటికిని మఱచువారము కాము! మాతండ్రికి స్నేహితుండవును, పెద్దవాడవును నగుటం జేసి నీవు మాకు తండ్రితో దుల్యుండవు. నీవు ప్రాణంబులు బాయనుంటివని మాత్రము మేము విచారింపుచున్నాము.

జటా — రామా! ఇంక నాశరీరంబునఁ బ్రాణములుండవు. ఇంకొక్కమాట చెప్పవలసి యున్నది. మీరీమార్గమున బోయితిరేని యొక్క కపివలన మీకార్యంబు నెఱవేరును.

తే. గీ. కన్నులను జీకటులిపుడు గ్రమ్ముచుండె
నొడలువశముగాకింతయు నొప్పుచుండె
మాటరాకుండె నిప్పుడు నోటివెంట
దివిజలోకంబు జేరెద దివ్యచరిత
రామ శ్రీరామ జయరామ రామరామ.

(ప్రాణములు విడుచుచున్నాఁడు)

శ్రీరా — ఎంతకష్ట మెంతకష్టము! పతంగేంద్రా! నీవు ముక్తి నందెదవుగాక! (లక్ష్మణునిఁజూచి) తమ్ముడా! మనకుపకారము సేయఁదలంచి తుదకీతడెట్లయ్యెనో కంటివా! ముందుగా మనమీతనికి దహనకృత్యములు సలిపి యనంతరము సీతాన్వేషణంబున వర్తింతము.

లక్ష్మ — మంచిది.

(ఇఱువురు నిష్క్రమింతురు)

ఇది ప్రథమాంకము.





శ్రీ

లంకాదహనము.

(సీతాన్వేషణము.)



ద్వితీయాంకము.



రంగము:—కిష్కింధపుర ప్రాంతోద్యానవనము.

[ప్రవేశము:—శ్రీరామ లక్ష్మణులు]

శ్రీరా—తమ్ముడా! సకలప్రదేశంబులయందును సీత నన్వేషించితిమిగాని యెందును నామెజాడ కానబడలేదు. ఇంక నామె కనఁబడుట కల్ల.

తే. గీ. సీత లేకున్న రాముని జీవమేల
భాగ్యభోగ్యములేల సంపదలవేల
సన్నుతీంద్రుని రీతిని సంచరింతు
తమ్ముఁడా నీవుపురికింకఁ దరలుమయ్య.

సత్యవాక్పరిపాలనాంతరంబుదైననుజానకి లేకుంటచే నేను పురంబునకు రానొల్లను. ఈయడవులయందే తనువు వెళ్ళదీసెదను—(సీతనుద్దేశించి)

మ. గరితా! నన్నెడబాయ జాలకను సౌఖ్యశ్రీలనుంబాసి ను
మ్కరదుర్గాంతదురంతదుస్సహమహోగ్రక్రూరమౌకానలన్
జరియింపంజను దెంచియాకరణినో జంబ్రోమముల్ వీడి యెం
దరుగన్ జాలితివీవు నన్విడిచియో యజ్ఞాతపత్రేక్షణా.

సీ. మహనీయమణిమయ । మందిరంబులెయౌను
పర్ణశాలలునాకు । బద్మగంధి
అతిమోదమిచ్చు ను । ద్యానవనములౌను
కాననంబులునాకు । కంబుకంఠి
షడ్రసోపేత భో । జనముగా నొప్పును
కందమూలమునాకు । గరితమిన్న
హంసతూలికపాన్పు । లౌచును రాజిల్లు
దర్భశయ్యలునాకు । దలిరుఁబోఁడి
తే. గీ. కష్టములుజూడ మిగుల సౌ । ఖ్యములెయగును
చింతమదికి సంతోషమై । చెలఁగుచుండు
కలదరిద్రమునాకు భా । గ్యంబెయగును
నీవునాదండనున్నచో । నీరజాక్షి.

అట్టినిన్ను విడిచినేనింక నీజగంబుననెట్లు బ్రతుకగలను !

ఉ. భూమితనూజ సీతకడు । ముగ్ధవనంబులయందు మీరఁగే
ల్లీమెనుజూతురోయనుచు । నెంతయు జెప్పెను మానుతల్లి యు
ర్మిళమగువన్ వనంబునను । నీకిరఁకిన్విడి యింటికేఁగ దా
నేమనిదూఱునోమనల । నేమియు దోఁచకయుండెలక్ష్మణా.

లక్ష్మ——అన్నయ్యా ! ఏలయీచింత ! లంకాధిపతియగు రావణుండను దైత్యుండు సీతనపహరించినాడని జటాయువువలన నొక్కింత వింటిమికదా !

శ్రీరా——(కోపముతో) ఓరీ ! రావణా ! దుర్మదాంధా !

మ. ఇదిగోవచ్చుచునుంటి రాముఁడనురా । పమూలయందుండినన్
బదియాఱ్వక్కలు సేతునీశిరములన్ । బాహాబల ప్రౌఢిమన్
మదిరాక్షిన్ వనమందునుండఁగఁగదన్ । వంచించితో దెచ్చినా
మొనటన్ నిల్చిబలంబు జూపుమికనీ । వెంతైనదైత్యాధమా.

(పోఁబోవుచున్నాఁడు)

(రాముని వారించి)

లక్ష్మ—అగ్రజా! ఇచ్చట రావణుఁడు లేఁడు. జటాయువువాక్యము విని యుండుటచే నిశ్చయముగా రావణుఁడెచట నున్నాఁడని యిట్లు కోపావేశంబున బలుకుచున్నారు కొందరపడకుఁడు.

తే. గీ. అలదశాస్యుని జాడల | నరసి వాని
భీకరాజినిబరిమార్చి | పృథ్వీసుతను
మించుముదమున దెచ్చి య | ర్పించి నీకు
ధన్యతను గాంచెదను నేను | ధర్మమూర్తి.

కావునఁ గొంతకాల మోపిక బట్టుటకుఁ బ్రార్థించుచున్నాను.

శ్రీరా—తమ్ముఁడా! అది యెక్కడిమాట. ఆజటాయువు ప్రాణప్రయాణకాలమున సీత రావణునిచే నపహరింపఁబడినదని చెప్పెను గాని యాలంకాపుర మెక్కడనున్నదో దానికి మార్గమెట్లో యాసంగతులన్నియు మనకు సవిస్తరముగ జెప్పలేదు. అయ్యది మనకెట్లు తెలియును? యిదియంతయు వట్టియాస. ఏమైననుసరే. మదీయనిశితశరపరంపరలఁ గప్పి చతుర్దశభువంబులను భస్మీపటలము గావించెదను. అప్పుడైనను సీత యెక్కడనున్నను బ్రహ్మాదాదులాసీతను దెచ్చి నాకర్పింపక యుందురేమో చూచెదఁగాక.

(శరమును సారించుచున్నాఁడు)

లక్ష్మ—అన్నయ్యా! ఆగుము.

తే. గీ. రాక్షసుడెవండో గొంపోయె | రమణిమిన్న
వానినెమకి రణమున ద | ర్పంబునడప
వలయు గాక లోకములపై | నలుకజూప
ధర్మమే కిక్కమానుము | ధర్మచరిత.

శ్రీరా—సరే. ఇదిగో హృదయమును రాయిగా జేసికొంటిని. కాని యాదైత్యుఁడున్న తావు మనకెట్లు తెలియును?

లక్ష్మ—ఒక్క కపివరునివలన మనకార్యంబు చక్కవడుననిజ టాయువు వచించెనుకదా; అతఁడు మనకుఁ గనిపింపకయుండునా? ఇప్పుడు మనముచేరిన ప్రదేశమంతయు, వానరమయముగా నున్నది. మనలను జూచి యాకోతులన్నియు, కిలకిలారావంబులు సేయుచు నలుదెసలం బరుగులిడుచున్నవి.

శ్రీరా—కోతిచేష్టలని చెప్పిరికదా. వాటిచేష్టలవి మానునా! అడుగో యెవ్వఁడో యొకవానరుండిట్లు వచ్చుచున్నాఁడు.

[హనుమంతుఁడు ప్రవేశించును.]

హను—(తనలో) ఎవ్వరో యిరువురు రాజపుత్రులీ వనప్రాంతమున విహరింపుచుండిరనియు, వారింగాంచి వానరులందఱును బరుగెత్తుచుండిరనియు, ఒకవేళ వాలికి సహాయంబొనర్ప నరుదెంచిరేమో యని నాకుఁ గూడ భయముగలుగుచున్నదని, వారి సమాచారము నారసిరమ్మని సుగ్రీవుండు నన్ను బంపినాఁడు. ఇదుగో ఆరాజకుమారులు (పరిశీలించి) ఏమిది! వీరిముఖంబులు జూడ రాజకుమారులవలెఁ దోచుచున్నది. వేషముల నీక్షింప తాపసవృత్తినిఁ జరించువిధము దోచు. ప్రపంచకమంతయు నేలఁదగిన వీరీరీతిని వనంబులందు జరించుటకుఁ గారణమేమో కదా! సమీపించి వీరివృత్తాంత మడిగెదనుగాక. ఇంతలో హాని యేమున్నది? (రామలక్ష్మణులను సమీపించి ప్రకాశముగా) పుణ్యమూర్తులారా! నమస్కారము లందుకొనుఁడు.

శ్రీరా—వానరోత్తమా! నీవెవ్వరవు?

హను—మహాత్ములారా! కేసరియను వానరోత్తమునకు నంజనీదేవియందు నీశ్వరప్రసాదమున జనించిన వాఁడను. హనుమంతాఖ్యుఁడను. ఇచ్చట ఋష్యమూకగిరి యందున్న ప్లవంగరేఁడగు సుగ్రీవుండను వానికి మంత్రినై యుందు ఇది నావృత్తాంతము.

తే. గీ. తపసివేషంబు లీరీతి దాల్చియిటకు
నేగుదెంచి భవ్యాత్ము లీరలెవరొ
పరమదయఁబూని పల్కుఁడీ భానుసుతుఁడు
మీదువార్తను నరయఁ బంపించెనన్న.

ఆభానుపుత్రుండగు సుగ్రీవుఁడు తనయన్నయగు వాలితోఁగలహమాడి యాతని భయంబునం జేసి ఋష్యమూకగిరియందు వసింపుచున్నాఁడు.

లక్ష్మ—అన్నగారితోఁ సుగ్రీవునకుఁ గలహమేల వాటిల్లెను?

హను—ఏమున్నది? కామాంధకార నిమగ్నులైనవారు ధర్మాధర్మముల నరయరుకదా! సుగ్రీవుని భార్యయగు రుమను వాలియపహరించి తనయొద్దనుంచుకొనుటయే దీనికి కారణము.

శ్రీరా—(హనుమంతునితో) ఛీ! ఎంత యవివేకము! ఎంత పాపము!

ఉ. తమ్మునిభార్యయంచు గను దల్పక ధర్మమునెంచకుండఁ జి
త్తమ్మున మోహమంది పర దారనుదెచ్చెనె పాపభీతి లే
శమ్మును లేక నాకరణి సాహసమూనుచు నింకనెల్లు లోఁ
కమ్మున ధర్మముల్ నిలచు కాలుడునైచు నె యిట్టివారలన్.

అప్పుడు సుగ్రీవుడేమి సేయఁగలైను?

హను—ఏమిచేయఁగలడు. ఓపినయంతవఱకు వాలితోఁ బోరాడెను కాని, వాలిబలంబధికమై యుండుటచేత భీతిల్లి పురంబువిడిచి యీగిరియందు దనయనుచరులతో నివసింపుచున్నాఁడు.

పుణ్యమూర్తులారా! మీరెవ్వరో యానతీయుఁడు.

5 అనుబంధము.

లక్ష్మ—హనుమంతా! మేము రఘుకుల సంభూతులము. దశరథ భూపాలుని పుత్రులము. ఈతఁడు నాయన్నయగు శ్రీరామచంద్రుఁడు. పితృవాక్పరిపాలనార్థమై యీతఁడు జాయాసహితముగా నర

ణ్యాముల కరుదేర నేసీతని బాయజాలక వెనువెంట వచ్చితిని. దండకా వనంబునఁ బర్ణశాలయందుండు తఱిని నొక్క దైత్యుండు మమ్ము వంచించి మాపదినెయగు సీతను నపహరించుకొని పోయినాఁడు. తదన్వేషణార్థమై యిట్లుబయలుదేరి వచ్చితిమి.

హను—రామలక్ష్మణులారా! సమయమునకు జ్ఞాపకమువచ్చినది. ఇటీవలఁ గొన్నిదినంబుల క్రిందట లంకాధిపతియగు రావణుండొక యబలను దశరథముపై బెట్టుకొని పోవుచుండగా నామెవిలపించుచు తనభూషణంబులను నొకగుడ్డమూటను గట్టి యీగిరిపైఁ బడ వైచినది. అయ్యవి సుగ్రీవానుచరులగు వానరులకు దొరకగా వారు వాటిందెచ్చి యాతని కర్పించిరి. అయ్యవి సుగ్రీవుఁడు కడుభద్రముగా దాచియుంచినాఁడు? మీరచ్చటికరుదెంచి వాటిందిలకింపవచ్చును. ఒకవేళ నయ్యవి సీతామహాదేవివై యుండునేమో! అది యట్లుంచుఁడు. సుగ్రీవుఁడు పరమసద్గుణమూర్తి. మీసఖ్యము సేయుట కాతఁడుమిగుల సంతసించును. సీతాన్వేషణ కార్యమాతనివలన నాతని సహాయమున జక్కఁబడఁగలదు. కావున గృపాంతరంగులై యచ్చటకి విచ్చేయుఁడు.

శ్రీరా—(లక్ష్మణుఁనిఁ జూచి) హనుమంతుఁడు చెప్పిన భూషణములఁ జూడ నాచిత్తము మిగులతత్తరమందుచున్నది. సుగ్రీవునికడకీ హనుమంతునివెంట నేగుదము రమ్ము.

లక్ష్మ—చిత్తము.

హను—ఇటురండు. (అందఱును నిష్క్రమింతురు.)

రంగము:—ఋష్యమూకగిరి.

[ప్రవేశము:—శ్రీరామ లక్ష్మణులు-సుగ్రీవుడు-హనుమంతుఁడు]

శ్రీరా—(లక్ష్మణుఁనిజూచి) తమ్ముఁడా! ఇప్పుడు మనము జూచినవన్నియు, సీతయొక్క యాభరణంబులే. అందులకొక్కింతయు సంది

యము లేదు. (సుగ్రీవునిఁజూచి) సుగ్రీవా ! నవభూషణంబుల నతిజాగరూకతతోఁ దాచి మాకు గనఁబఱచి సంతోషము గలుగ జేసినందులకు నేనెప్పుడును నీకుఁగృతజ్ఞుఁడనై యుండువాఁడను.

సుగ్రీ—దేవా ! నేనుమీయాజ్ఞకుఁ బాత్రుఁడనే కాని, వినుతికి మాత్రము బాత్రుఁడనుగాను.

తే. గీ. వాలినాభార్యను హరింప ♦ బలము లేని
హానినాజనినోర్వగ ♦ భయముచేత
యనుచరులతోఁడ నిచ్చట ♦ నలరుచుంటి
నెట్లురక్షించెదోయన్న ♦ నినకులేశ.

హను—ఇవ్విషయమున భానుజుఁడు మీశరణంబు నందుచున్నాఁడు.

శ్రీరా—(సుగ్రీవునిజూచి) సుగ్రీవా ! ఉపకారము సేయదలంచిః వారికి ప్రత్యుపకారము సేయనెంచు ధర్మపరుల లక్షణమైయున్నది. నీచరిత్రంబంతయు హనుమంతునివలన వినియుంటిని. ఇంక నీవు మనంబున భయంబు దక్కి యుండుము.

తే. గీ. ధర్మహీనుఁడై నీదగు ♦ దార నపహ
రించిన దురాత్మునాజి వ ♦ ధించి నీకు
ముదము నెడగూర్చి కిష్కింధ ♦ పురికినిన్ను
బతిగ జేయుదు నమ్ము నా ♦ పల్కు సఖుడ.

నేటినుండి మన మిరువురమును సఖులమైతిమి. ఇంక నీవు భయమువిడిచి వాలిని రణమున కాహ్వానింపుము. అతఁడు నీపైకి నరుదెంచును. మీరిరువురను గయ్యము సేయు సమయమున వాలిని నేనువధించెదను.

హను—దేవా ! రామా ! వాలియు, సుగ్రీవుండును రూపంబున నొక్కతీరుగనే యుందురు. వీరిరువురును రణము సేయు సమయమున నీవు మిగుల జాగరూకతతో నుండవలయును.

సుగ్రీ—మహాత్మా! రామచంద్రా! యుద్ధసమయమున నేను కంఠంబున నొక్క పుష్పహారంబు నలంకరించుకొందును. ఆయానవాలునుబట్టి నీవు వాలింబడఁగొట్టుము.

శ్రీరా—మంచిది. ఇంక నీవు సంశయింపకపొమ్ము.

(సుగ్రీ, హను, నిష్క్రమింతురు.)

శ్రీరా—(లక్ష్మణునిఁజూచి) తమ్ముఁడా! జటాయువు వచించినది సత్యమైనది.

తే. గీ. వాలిఁ నిలోనఁ దెగటార్చి । భానుపుత్రు
రాజుఁ జేసిన జనకజా । రమణి నెమక
వానరానీకమును బంపి । పలుదెసలకు
మనకు దోడ్పడ నెంచును । మహితలీల.

మన మీవానరుల సహాయమున కార్యసిద్ధి బొందగలుగుదుమని తోచుచున్నది. వాలింజంపుటవలన నపవాద మేమయిన వచ్చునేమో యని మాత్రి మాలోచింపుచున్నాను (ఆలోచించి) అయిన నందుదోష మేమియును లేదు.

తే. గీ. పరులవిత్తము హరియించు । వాని పరుల
దారల గ్రహించువానిని । దండనంబు
సేయకుండుట దోషంబు । క్షితితలేంద్రు
పట్లకాఁ దూల్పఁగవచ్చు । వాలినిపుడు.

లక్ష్మ—నిశ్చయము.

శ్రీరా—ఇంక మనమరిగి కాలోచితకృత్యములు దీర్చికొని వాలిసుగ్రీవుల పోరాటంబును కెదురుచూచుచుందము.

(నిష్క్రమింతురు.)



రంగము:—కిష్కింధ.

[మందిరమున, వాలి, తార, ప్రవేశము.]

వాలి—(తారను జూచి) రమణీమణీ! ఏమికారణమోగాని మూఁడు నాలుగు దినములనుండి సుగ్రీవుని యనుచరులు విచ్చలవిడిగాఁ జరింపుచున్నారు సుమా. ఏమిధైర్యమో మాత్రము నాకుఁ దెలియకున్నది.

తార—సుగ్రీవుని కడ కెవ్వరో యిద్దరు రాజకుమారులు వచ్చినారఁట! వారుండిరని ధైర్యముచేత కాఁబోలు!

వాలి—వారు సుగ్రీవున కేమి సేయుదురు?

తార—మీపై కెత్తి వచ్చుటకు భానుసుతునకు సహాయము సేయుదు రేమో

వాలి—అది కేవలము వెఱ్ఱిమాట. రక్షోనాయకుండైన రావణుండే నా బాహుబలపు మధ్యఁ జిక్కి నాతోఁ సఖ్యంబు జేసికొనినవాఁడు. అట్టివారో వీ రెంత?

తార—ఏపుట్టలో నేపామున్నదో యెవ్వ రెఱుంగుదురు?

వాలి—సుదతీ! పతిబలము నెఱింగియుండియు నిట్లు పల్కుచున్నావు.

మ. చతురంభోధి పరీతమైన ధరణీ చక్రింబునంగల్గు భూ
పతు లే కాదు సమస్తలోకములు నా పైనెత్తిరానిమ్ము మా
యత శాఖాబల దర్పమేర్పడగ నస్మాడంగనే జాలనే
మతియందిట్లు దలంపగాఁ దగునె భామా శంక నీ కేటికిన్.

[తెఱలో]

ఓహో! నీవంతటివాడవే యగుదువు. కానిమ్ము. ఇంతవఱకును కాలమునకోర్చి నిన్నుఁ గూల్పక వేచియుంటిని. ఇఁక నిన్ను క్షమించువాఁడనుగాను.

తే. గీ. భార్యనపహరించినయట్టి పాపమతివి
యగ్రజుండని చెప్ప సిగ్గానునాకు
తులువ ! యాజికేతెంచి నీ దౌర్బల్యంబు
జూపుమీ యింకనిన్నును సాక్కజేతు.

వాలి—(విని) ఏమిదీ ! పడతీ ! వింటివా ! సుగ్రీవుని వాక్యములు. నిన్న మొన్నటిదాక నాచేదెబ్బలు తినితిని భయముచేత బుష్యమూకంబు ప్రవేశించి, నేటికి మరల దర్పమేర్చి నాపైకెత్తి వచ్చి నన్నా రణమున కాహ్వానింపు చున్నాడు. కానిమ్ము. ఈసారి వీనిందప్పక తుదముట్టించెదను. సతీమణీ ! సుగ్రీవుండు రణమున కాహ్వానింపు చుండెను కావున నేబోయి విజయలక్ష్మి లాలితుండనై సత్వరము నరుదెంచెదను.

తార—మీరామాట జెప్పినంతనే నాకు భయమగుచున్నది. నేనెన్నడును మిమ్ము దేనికిని నభ్యంతరపెట్టలేదు కాని యీసారిమాత్రము సుగ్రీవునితో రణముచేయుటకు మిమ్ములను బంపుటకు నాచిత్తంబు సమ్మతింపకయున్నది.

తే. గీ. రవికులాంభోధి చంద్రుండు రామచంద్రు
డనుజుతోడను సుగ్రీవు నండజేరె
వారిబలమును నమ్మియే భానుసుతుడు
బిలచె నాజికిమిమ్ముల వేడ్కతోడ.

కాకున్న నింతటి ధైర్యమెచ్చటనుండి వచ్చును? ఆరామలక్ష్మణులద్వితీయపరాక్రమ సంతులని వినియున్నదాన. కావున మీరిప్పుడు రణమున కేగవలదు.

వాలి.—ఆ రామలక్ష్మణు లేమిహేతువుననో యిట్లు వచ్చియుండురు గాని సుగ్రీవునకు సాయముచేయుటకు మాత్రముగాదు. రవికులీనులు నిరంతర ధర్మవ్రతాచార పారీణులనియు, సంత్యసంధులనియు

వినియుంటిని. అట్టియెడల నెన్నఁడును నేవిధమైన యపకారమును జేసి యుండని నాపైకి వారేలకయ్యమునకు వత్తురు? వారుమాత్రము మంచిచెడ్డలు విచారింపరా! నీవట్లెన్నటికిని దలంపవలదు.

తార—మీరట్లన్న నేనేమనఁగలను. ఎన్నఁడును లేనిభయము నాకిప్పుడు గలుగుచున్నది లేకున్నచో మీతోనింతగా చెప్పుదునా! నేటిదినమున సుగ్రీవుని గంభీరధ్వని వినినంతనే నాగుండెలు తల్లడిల్లినవి. కావున నాప్రార్థన మంగీకరించి నేటికి సుగ్రీవునితో రణముసేయుటకు బోవలదు.

6 అనుబంధము.

వాలి—తరుణీ! స్త్రీలు పిఱికి వారనుమాట సత్యము జేసితివి. నీకేమియు భయము లేదు. ఇంక నాకనుజ్ఞనిమ్ము?

తే. గీ. నాకు జడిసి యేమూలనో నక్కియుండి
నేటికేతెంచె మఱల నా నీరజాప్తు
తనయుఁ డనిసేయ వాని దోర్దర్పమడచి
విజయలక్ష్మిని గైకొని వేడ్కతోడ
నేగుదెంచినప్పుడు కౌఁగిలిమ్ము తరుణి.

నేనిదే పోవుచున్నాఁడ. (నిష్క్రమించును.)

తార—(తనలో) నాకేమోగాని నేఁడుమిగుల భీతిజనింపుచున్నది. గానిమ్ము. భగవంతుఁడున్నాఁడు.

(నిష్క్రమించుచున్నది)

ఇది ద్వితీయాంకము.





శ్రీ

లంకాదహనము.

(సీతాన్వేషణము.)

తృతీయాంకము.

రాగము:—గిరిప్రదేశము.

[రామలక్ష్మణులు ప్రవేశము.]

7 అనుబంధము.

శ్రీరా—(సీతనుద్దేశించి) హా! సతీశిరోమణీ! పూర్వజన్మము నం దేదంపతుల నెడబాపి యుంటినో యాపాపఫలం బిప్పు డనుభవింపు చుంటినిగదా! నిన్ను బాసి నాటనుండియు నిద్రాహారములు లేక ఒక్కటి తిరుగ బరితపించుచుంటి. మహాధైర్యచిత్తుడనగు నేనె యిట్లు సంతాపము నుబొందుచుండ అబలవగు నీవు రాక్షసునిచే నపహరింపబడి, నాకై యెంతగా జింతింపుచుంటివో కదా!

ఉ. హారమణీమణి! జనకరాజాత్మజ! పద్మవిశాలనేత్రి! యా
హారమణీయ విగ్రహ! గుణాకరి! సాధుచరిత్రి! సాధ్వి! శాం
తారుచిరాంగి! సీత! నినుబాసి చరింపుచునుండ వాడ రా
వే! శరణుండ నన్ గృపను వేగను వే పరితాపమార్పవే.

ఆనాడరణ్యంబున మాయమృగంబు మమ్మలనింత దుర్దశకు దెచ్చినది.

తే. గీ. ఆశ్రమంబున మేము లేకుండ నట్టిజాడ
గనిసి లంకాధినాయకుం డరుగుదెంచి

మాయచేతను నిన్నుఁ గొంచుఁ బోయెగాక
నేనెయుండినఁ దరమానె నీరజాక్షి.

అక్కటా! సుదతీ! ఆరాక్షసునిచేఁ జిక్కి యెట్టియిక్కట్లఁబడు చుంటివోకదా! ఆనాఁడు రాక్షసుఁడు నిన్ను దనరథంబుపైఁ బెట్టుకొని పోవునప్పుడు విడిపింపుమని నన్నుగూర్చి యెంత విలపించితివోకదా! నీవనినవాక్యములు జటాయువుచే వినియు హృదయము వ్రయ్యలవక యున్నది. (రావణునుద్దేశించి) ఓరీ! రావణా! దైత్యకులపాంసనా! మాయచేసి యబలను గొనిపోవుట యదియేటి శౌర్యము? సత్వరము గనే మదీయ నిశితాస్త్రములు నిన్ను పుత్రమిత్రామాత్య భృత్యవర్గం బుతో గూడ యమపురికి బంపును. చేటుకాల మాసన్నమగుటచేతనే యిట్టి దుష్కార్యము గావించినావు. కానిమ్ము జగంబునవింక నెన్నాళ్ళు మహాబలవంతుఁడనని గర్వించెదవు?

లక్ష్మ—(తనలో) హా! విరించీ! రఘుకులరత్నంబగు రామ చంద్రుని కెట్టిసంతాపంబును గలుగ జేసితివి! ఈతఁడు నీయెడలనేమి మహాపకార మాచరించినాఁడు? సీతావియోగమునకై చింతించునీతని నెట్లూరడింపగలను! (ప్రకాశముగా) అన్నా! రామభద్రా! నీవు వచించినట్లు సత్వరముగనే నీశరంబులు రావణునిఁ దెగటార్పగలవు. వానికి వినాశకాలము సమీపించుటచేతనే యిట్టి ద్రోహమాచరిం చినాఁడు.

శ్రీరా—తమ్ముడా! కర్మఫలంబును ప్రతివాడును ననుభవించి తీఱవలయును. సరే. నాచింత సీత నాకనులముందు పడువఱకునుఁ బోవునది కాదు. (ఇంచుక యూరకుండి) ఇదివఱకే మనము కాలయాపన మొనర్చితిమి. ఇకనైన సీతాన్వేషణమును, రావణ వధోద్యోగం బును బూనవలయును అన్నట్లు మఱినితిని సుగ్రీవుని యభీష్టముదీర్పఁ దలంచి వాలిని గిలించి యాతనిని గిష్కింధకభిషిక్తుని జేసితిమి.

సీతాన్వేషణ మాచరించుట కియ్యది వర్షాకాలమగుటచే మనల నిక్కడనుండమనియు, వర్షాకాలము గడిచిన వెంటనే నాకడ కరుదెంచి సీతజాడల నరయు ప్రయత్నము సేయుదుననియుఁ బలికి యింతవఱకును రాలే దేమి కారణమో నేనూహింపఁజాలక యున్నాను.

లక్ష్మ—ఆయాదిక్కులయందుండు వానరులను సీతాన్వేషణ మాచరించుటకుఁ దోడ్కొనివచ్చుటకు సరిగియుండెనేమో యని తలంచెదను. కాకున్నచో మనమాతనికి చేసిన ప్రత్యుపకారమును మఱచునా! అతఁడంత కృతఘ్నుఁడా! అయినను బరులహృదయంబు లగోచరంబులు.

శ్రీరా—(ఎదుటజూచి) అదుగో యెవ్వఁడో వానరుఁడు కాబోలునిట్లు వచ్చుచున్నాఁడు. వానింగనుఁగొన్న సుగ్రీవుని వార్త తెలియగలదు. వాని నిటకుఁ దోడ్కొనిరమ్ము.

లక్ష్మ—(నిష్క్రమించి వెంటనే వానరునితో బ్రవేసించును.)

వాన—(రామునిఁ జూచి) దేవా! రామచంద్రా! వందనములు.

శ్రీరా—ఓయీ! వానరా! సుగ్రీవుఁడు పురంబునందున్నవాఁడా?

వాన—దేవా! ఆతఁడు పురంబువిడిచి యెక్కడకుబోవును? నూతనరాజ్యలక్ష్మి యాతనిని వరించినదికదా. దానికేమి. దానితోబాటు తారకూడ లభించుటజేసి కాముకవ్యాపారలోలుఁడై, రాచకార్యముల నహితముమఱచి మందిరమువిడిచి యివతలకు వచ్చుటయే లేదు.

శ్రీరా—అవును. అంగనాసక్తచిత్తులకు ధర్మాధర్మములు తెలియవుకదా! పాపము నీవు ఫలాహారణార్థమై వచ్చితివని తోఁచుచున్నది. నీవు పోయిరమ్ము.

వాన—చిత్తము. (ఇవతలకు వచ్చి తనలో) సుగ్రీవుఁడు రాము నిచేత దనకార్యము జేయించుకొని, యీతనికార్యము చేయుటయందు నశ్రద్ధ వహించినాఁడు. వీరలిగితి రేని యీతనికిఁగూడ వాలిగతిపట్టుట యే నిశ్చయము.

(నిష్క్రమించును)

శ్రీరా—తిమ్ముఁడా! వింటివా! ఇప్పుడు సుగ్రీవుని వ్యాపార మెట్లున్నదో!

తే. గీ. భార్యనపహరించిన యట్టి వాలిఁగూల్చి
భార్య నొసగి చేసితి రాజు భానుసుతుని
కాని వాఁడుగృతఘ్నుఁడై కార్యములను
మఱచి యుండెనుకాబోలు మనదుపట్ల.

ఉపకార మాచరించినవారికి యపకారము వెంటవచ్చుననుటసత్యమే.

లక్ష్మ—సుగ్రీవుఁడు మనయెడల నిట్లశ్రద్ధ వహించి యుండు నని నేనెన్నఁడును దలంపలేదు.

శ్రీరా—మోహాంధకార నిమగ్నులయినవారికి యుక్తాయుక్త విచారణముండునా? ఇంతకును లోకైక వీరుండగు వాలినిజంపికిష్కింధ వీనికిచ్చుటచేతనే గర్వాంధకార ప్రమత్తహృదయుఁడై యుండెను. వానిపని దీఱినదికదా. మనపనితీఱినేమి తీఱకున్న నేమి? అదియంత యువానికేల. అఁడేమో మనకు మహోపకార మాచరించునని వర్షాకాలమంతయు నిచ్చుటయుంటిమి. కాలమంతయు గడచిపోయినది. ఇంక మనమైన నేదేని యుపాయమాలోచింపవలయును.

లక్ష్మ—భానుజుఁడు రాకుండునా!

శ్రీరా—వచ్చినను రాకయుండినను నాతఁడేమి సేయఁగలఁడు?

తే. గీ. స్త్రీలయందుననిజత్తంబు జేర్చినాఁడు
పానమందు నాసక్తితో వరలుచుండె

నట్టిసుగ్రీవు డియ్యెడ నిరుగుబెంచు
గాక స్థిరచిత్తమున నుండఁ గలడె చెప్పుము.

ఇంకా నాసంగతిగూర్చి విచారింతము. కాంతామణియందున్న బెంగచేఁ గృశించితిని. నీవానాఁడు సేవలు చేసిచేసి డస్సియుంటివి. ఇందులో నెవ్వరుకార్యమును దీర్పఁగలరు? మఱే. వట్టియాస. ఏనాఁడు సీత నన్నెడబాసినదో యానాఁడే నేను వ్యర్థుఁడనైతిని. ఇఁక నీయాస లన్నియు విడిచి యడవిని దాపసవృత్తినుండుటయే మేలు.

లక్ష్మ—అగ్రజా! నీవు ధైర్యమును గోలుపోవలదు. సుగ్రీవుండు రాకుండినమాత్రమున మనకార్యము జక్కపడకయుండునా! ఎంతవెఱ్ఱిమాట పలికితివి! బ్రహ్మాండభాండము లన్నియు నొక్కపెట్టున భస్మముసేయఁజాలు నీతమ్ముఁడుండగా నీకెట్టికొఱంతయు సంభవింపదు. అన్నయ్యా! నీవింక సందేహింపక నాకనుజ్ఞనిమ్ము,

మ. అనృతంబుల్ వచియించుసూర్యసుతునే నాజిం ద్రుటింగూల్చి యా
దనుజుల్ రావణసంగరాంగణములో దర్పంబుదూలించి శ్రీ
జనకక్ష్మాధవపుత్రిదెచ్చియిక నీ సాన్నిధ్యమందుంచి నె
మ్మనమానందముఁబొందఁజేతు రఘురామా! రాజకంఠీరవా.

(సుగ్రీవు నుద్దేశించి.) ఓరీ! సుగ్రీవా! కృతఘ్నా!

తే. గీ. వాలిదర్పంబు దూలించి పట్టభద్రుఁ
జేసె నిన్నును రాముండు క్షితితలమున
నట్టి యుపకారము మఱచి యలరుచున్న
గఱకుఁగత్తిని గంఠంబు నఱకువాఁడ.

(పోఁబోవుచున్నాఁడు.)

శ్రీరా—(లక్ష్మణుని బట్టుకొని) తమ్ముఁడా! ఆగుము. ముందువెనుక లరయకుండ నెట్టికార్యమును మనము సేయఁగూడదు. అందులో ధర్మవర్తనమందు రఘుకులము మిగుల ప్రసిద్ధి వహించినది సుగ్రీ

వుడెంత మనకార్యము మఱచి వర్తింపుచున్నను ముందుగా మనము తొందరపడరాదు, కావున నీవరిగి కాలయాపనమైనదని చెప్పి యాసుగ్రీవుని దోడితెమ్ము. ఆతఁడునిరాకరించెనేనిపైమాటచూచుకొందము.

లక్ష్మ—అన్నయ్యా! మనకుపకారముజేసిన వారియెడలఁగూడ నీహృదయము నవనీతమయమై యుండును. కృతఘ్నులను దండించుట దోషముకాదు. కామాంధకార నిమగ్నుఁడైమన యుపకారమును మఱచి వర్తించు యాసుగ్రీవుఁడు దండనార్హుఁడు. ఆతనిని వధించి యంగదుని రాజుగా చేయుదము. అతనివలన మనకార్యములు నెఱవేఱును.

శ్రీరా—తమ్ముఁడా! తొందర మెప్పుడును ధీరపురుషులకు పనికిరాదు. కావున నాయాజ్ఞ నతిక్రమింపక నీవు కపురయాంబున సుగ్రీవుని కడకరిగి, యిదియంతయు దెలిపి నాకడకుఁ దోడ్కొనిరమ్ము ఒకవేళ నాతఁడు మదాజ్ఞ నిరాకరించెనేని యాతనితో నావచనంబులుగా నిట్లు చెప్పుము.

చం. దినకరపుత్రుకుండవు సు । ధీవర నీవుతలంప; నేనుచున్
దినకరవంశ జాతుఁడను । తేజమెలర్పగనంకుచేత నీ
వనితనుగొన్న వాలిని న । భంగురలీలవధించియా రుమా
వనితను నీకునిచ్చితిని । భవ్యగుణాఢ్యుఁడవంచు నెంచుమా.

తే. గీ. తరుణి జిక్కెనటంచును । దలచినాను
కార్యము మఱచి యారుమా । కాంతతోడ
దగిలి నిరతంబు వర్తింప । దగునె నీకు
నాదు హితమైన బాటించి । నాపు కావు.

ఓయీ! గతజల సేతుబంధనములకై విచారించినందునవలన ప్రయోజనము లేదు. ఇప్పుడైనను నేను నీకుఁజేసిన యుపకారమును జ్ఞప్తికిదెచ్చుకొని వానర శ్రేణులతోడ నాకడకురమ్ము.

తే. గీ. అట్లు గావింపకున్నచో నతిరయమునఁ
మహిత శాతరములు నీ పైఁగప్పి
వాలి యుండినచోటికి బంపువాఁడ
సందియము లేక చెప్పితి డెందమందు.

లక్ష్మ—ఇంక నేనరిగివచ్చెదను. (నిష్క్రమించును)

రాము—(నిష్కమించును.)



రంగము—కిష్కింధ.

[సౌధమున సుగ్రీవుండు, రుమ ప్రవేశము]

రుమ—ప్రాణేశ్వరా!

తే. గీ. సంపదలఁబాసివారికి జడసి కొండ
గుహల యందుననుంటిరి కువలయాక్ష
యైన నన్నును బాయంగ నగు నెమీకు
జూడఁగంటి నిన్నాళ్ళకు శుభచరిత్ర.

ఆవాలి పెట్టిన పాట్లు చెప్పుకొన్నచోఁ గుండెలు వ్రయ్యలగును. తన్నుఁ గూడుమని యెంతయో నిర్బంధపరచెను. కాని సాధ్వియగు తారయుండుటచే నేనాతనికివశపడలేదు. తార చేసిన మేలును మఱువరాదు.

సుగ్రీ—మొదట నీయందు నేను దురభిప్రాయపడితినిగాని, నీసుశీలతంగూర్చి తారవలన విని మిగులయానందమందితిని.

రుమ—దేవా! ఎన్ని చిక్కులుపడుచున్నను మీదివ్య పదారవింద సేనచేయు భాగ్యమెన్నటికైన లభింపకయుండునాయను నాశవహించి శరీరంబునఁ బ్రాణంబులుధరించియుంటిని.

సుగ్రీ—చెలీ! మనప్రయత్నమువలన నేమియు లాభము లేదు. అంతయు దైవాధీనముగాని మఱియొండు కాదు.

తే. గీ. వాలినోర్వంగజాల ౹ భయముచేత
ప్రాణములు నిల్పుకోనెంచి ౹ భావమందు
కొండగుహయందు జేరితి ౹ కువలయాక్షి
తప్పమన్నించి బ్రోవంగ ౹ దగునునీకు.

శ్రీరామమూర్తి యనుగ్రహమున నుమిరువురమును మరలఁ గలిసి కొంటిమి.

[తారప్రవేశము]

తార—(రుమా సుగ్రీవులనుజూచి) ఓహో! దంపతులు రహస్యములాడుకొనుచున్నారు కాబోలు! రావచ్చునో లేదో!

సుగ్రీ—తారా! నీకుదెలియని రహస్యములేమున్నవి?

రుమ—అక్కా! రమ్ము.

తార—నేనువచ్చుట కేమి లే. ఎప్పుడు సుగ్రీవుని విగ్రహము జూడగందునని నీవును, నెప్పుడురుమతోఁ గూడియుందునని సుగ్రీవుండును నన్నొకరికై యొకరుచిరకాలమునుండి వేచియుండి యిప్పటికి గలిసికొంటిరి. పానకంలో పుడకవలె మీయిరువురిమధ్యను నిప్పుడు నేనెందుకు?

[తెరలో]

ఏమీ! హనుమంతా! పెక్కుదినములనుండియు నీవు సుగ్రీవుని చూచుచుండ లేదా! ఇదయేనా సుగ్రీవుని మందిరమునకుదోవ? అట్లయిననీవు గూడయిప్పుడు నావెంటరమ్ము.

(సుగ్రీవునిచూచి)

తార—ఈగంభీరభాషణము లెవ్వరివైయుండునోగదా!

సుగ్రీ—కంఠస్వరమునుబట్టిచూడగా రామానుజుండగు లక్ష్మణునివలెఁ దోచుచున్నది ఏమోగాని నామనమున నించుక భీతికలుగుచున్నది.

[హనుమంతునితోఁ లక్ష్మణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

లక్ష్మ—(హనుమంతునిచూచి) హనుమంతుఁడా !

తే. గీ. మహితగుణుఁడైన రాముని మఱచి రాజు
కార్యములవీడి మతిమాలి కాంతఁ గూడ
దనరుచుండె సుగ్రీవుఁ డతనికి మేము
జేసిన యుపకారమకట వాసిమీఱ
పామునకు బాలుపోసిన భంగియయ్యె.

వర్షకాలానంతరము సీతాన్వేషణమందు వర్తించెదనని చెప్పి యింతవఱకును శ్రీరామసన్నిధికి రాలేదు. ఈతని కృతఘ్నత్వమునకు రాముండు దండతాడిత మహోరగంబు కరణి మండిపడుచు నాతనితోఁ గొన్ని వాక్యములు పలికి రమ్మని నన్నియ్యెడకుఁ బంపినాఁడు. కావున నాతనినిటకు బిలువుము.

హను—(తనలో) ఆహా ! ఇప్పుడు సుగ్రీవుఁడేవిధమున జేసినాఁడు. ఈతఁడు రామలక్ష్మణులయెడల గృతఘ్నుఁడై యుండెనేని వాలికి దటస్థించినగతియే యీతనికి దటస్థించును. (లక్ష్మణునితో) దేవా ! ఆతనిని నేనుదోడ్కొని వచ్చెదను. ఇట నిల్వుఁడు.

లక్ష్మ—మంచిది. సత్వరముగరమ్ము.

హను—(కొంచెము ఇవతలకువచ్చి సుగ్రీవునిఁజూచి గట్టిగా)—

ఉ. భానుతనూజ యిట్లు రఘువర్యుఁడు జేసిన కార్యమంతయున్
మానసమందునన్ మఱచి మానినితోడ చరింపుచుంటివే
మానుగఁగోపమూని యిటు మానవనాథుని యాజ్ఞఁబూని యెం
తేనియు జూడలక్ష్మణుఁడు తెంపునవచ్చెను నేగుదెంచుమా.

సుగ్రీ—తారా ! వింటివా ! హనుమంతుని వాక్యములు. అక్కటా ! నేనెంత పొఱబాటొనరించితిని. రాముని కార్యము మఱచి

యుంగనాజనలోనుండనై యుంటిని. ఇంక లక్ష్మణుండు నన్ను బ్రదుక నిచ్చునా ! ఆతనికడకేరీతిబోవగలుగుదును ?

తార—ఆలస్యమును మన్నింపుడని కోరినచో నా ర్తరక్షణబిరుదాంకితులగు నాయన్నదమ్ములేమియు నపకారమును సేయరు.

సుగ్రీ—(ఇవతలకువచ్చు హనుమంతునిఁ జూచి) హనుమంతా! నేను రాముని యెడల మహాపరాధం బొనరించితిని. లక్ష్మణుండు కోపావేశముతోడ నుండెను కాబోలు !

హను—రెండవరుద్రుని చందమున వెలుంగుచున్నాఁడు. కాకున్నచో నీకింతమఱపేల. ఉపకారముజేసిన రామలక్ష్మణులను మఱచి వర్తించుట ధర్మమా ! కానిమ్ము. జరిగినదేమియో జరిగినది. ఇప్పుడైనను వారిని రక్షింపుమని కోరుకొని, రామకార్యంబునందు జాగరూకుఁడవై వర్తింపుము రమ్ము. (అని సుగ్రీవుని లక్ష్మణునికడకు దోడ్తెచ్చును)

లక్ష్మ—(సుగ్రీవుని జూచి) ఓహో ! సుగ్రీవుఁడా ! జ్ఞాపకమున్నదా ! నేను రాముని తమ్ముఁడను. లక్ష్మణాభిధానుఁడను. మేము నీకుఁ జేసిన యుపకారమునకు దగినట్లు మాకు జేసితివి. కృతఘ్నుత్వమునందు జగమునఁ నీకుసాటి యింకొకఁడు లేఁడు.

ఉ. అక్కడ రామమూర్తి జన । కాత్మజగూర్చితపించుచుండ నీ
   విక్కడమోదమేర్పడఁగ । నింతులతోడ మెలంగుచుంటి వే
   నిక్కముగాఁగ రామధర । ణీపతి మేలును మర్చియున్న చో
   దక్కునె నీకుప్రాణములు । ధర్మచరిత్రుఁడునైచు నే నినుఁ.

నీవు బుద్ధిమంతుండవని తలంచి రాముండు నీవైరియగు వాలిం జంపి రాజ్యము నీకొసంగినాఁడు. ఇప్పుడిదియంతయు నేల ? రాముఁడు నీతో నిట్లుచెప్పమనెను.

చం. దినకరపుత్రకుండవు సు । ధీవర నీవుతలంప నేనునుఁ
   దినకరవంశ జాతకుడను । దేజమొప్పఁగ నందుచేత నీ

వనితను గొన్న వాలిని న ౯ భంగురలీలవధించి యారుమా
వనితను నీకునిచ్చితిని ౯ భవ్యగుణాఢ్యుడవంచు నెంచుచున్.

తే. గీ. తరుణిచిక్కె నటంచును ౯ దలచినావు
కార్యము మఱచి యారుమా ౯ కాంతతోడ
దగిలి నిరంతరంబువర్తింపఁ ౯ దగునె నీకు
నాదుహితమైన బాటించి ౯ నావు కావు.

ఓయీ! గతజలసేతుబంధమునకై విచారించిన లాభములేదు. ఇప్పుడైనను నేను నీకుఁజేసిన యుపకారమును జ్ఞప్తికిఁ దెచ్చుకొని వానర సేనలతో నాకడకురమ్ము.

గీ. అట్లుగావింపకున్న చో ౯ నతిరయమున
మహితశాతశరములు నీ ౯ పైనగప్పి
వాలియుండిన చోటికి ౯ బంపువాడ
సందియములేక చెప్పితి ౯ డెందమందు.

8 అనుబంధము.

సుగ్రీ—(లక్ష్మణునకు నమస్కరించి) లక్ష్మణా! ఈయినసూతి యెప్పుడును కృతఘ్నుడుకాడు. నూతన యువతీ సంప్రాప్తి గర్వమున నించుక యాలస్యమైనది. క్షమింపుము.

హను——దేవా! ఈతఁడు మన్నింపఁబడదగినవాఁడు.

తార—(లక్ష్మణునిచూచి) లక్ష్మణా! ఈతనిదోషమును మన్నింపుము. వానరసేనలను రావించుట కిదివంబునసే తగిన వారినిబంపును.

లక్ష్మ—(సుగ్రీవునిచూచి) కానిమ్ము. నీవు సేనాసమన్వితుండవై రామునికడకు సత్వరముగ రావలయును. (హనుమంతునితో) హనుమంతా! రామునికడకుబోయి వత్తము. రమ్ము.

హను——చిత్తము.

లక్ష్మ—(సుగ్రీవునిచూచి) భానుపుత్రా ! చెప్పవలసిన వాక్యములన్నియు జెప్పితివి. ఆపైన నీయిచ్చవచ్చిన యట్లుసేయుము.

(హనుమంతునితో నిష్క్రమించును)

తార—చూచితిరా ! లక్ష్మణుని యాగ్రహము. ఇప్పుడైనను మీరు సత్వరముగ చారులనుబంపి, కపివీరులను రప్పించి, సీతాన్వేషణోద్యోగమున మెలంగుడు.

సుగ్రీ—ఇంక నేను తత్ప్రయత్నమున నుండెద రండు.

(అందఱును నిష్క్రమింతురు)

ఇది తృతీయాంకము.





శ్రీ

లంకాదహనము.

[సీతాన్వేషణము.]

చతుర్థాంకము.

[రంగము—గిరియందు శ్రీరామలక్ష్మణులు ప్రవేశము.]

9 అనుబంధము.

శ్రీరా—తమ్ముఁడా! సుగ్రీవుఁడు సేనాసమన్వితముగా సత్వరముగనే చనుదెంచెదనని పలికి యింతవరకును రాలేదేమి కారణమోకదా! ఆసమయమున కన్లు నిన్నుఁ బ్రదిమాలుకొనెనేమోగాని మరల నాతఁడు మనకార్యము మఱచి యుండనోపు. కాకున్నచో నాతఁడు జాగు సేయనేల! ఇట్టి గర్వమంతయు నాతనికి మనము దెచ్చిపెట్టినదే.

తే. గీ. అన్నకనుజడిసి గిరిగహ్వరములందు
నున్న సుగ్రీవునకును మహోపకార
మాచరించితి ముదమున నతఁడు దాని
మఱచె; మానునేగుణములు మర్కటంబు.

ఈపాటికి మనమైనను బ్రయత్నముచేసియున్నచో సీత నరసియుందుము. దానికిఁదగిన పని కావించియేయుందుము.

లక్ష్మ—సుగ్రీవుండు తొలుదొల్త నంగనాసక్తచిత్తంబున మన కార్యము మఱచి ప్రవర్తించెను; కాని మనయెడల గృతఘ్నుఁడై

యుండినట్లు తోఁచలేదు. ఆతఁడు సైన్యముల సత్వరముగనే రావించి నీదర్శనంబున కరుదెంచునని తొరగూఁడ వచించెను. కావున నాతఁడు సత్వరముగనే వచ్చునని నాయభిప్రాయము.

శ్రీరా—కానిమ్ము. ఆముచ్చటగూడ జూతము.

[తెటలో]

తే. గీ. రామచంద్ర భూపాలుఁడు । రమ్యగుణుఁడు
భయముఁనందగఁబోకుము । భానుపుత్ర
శరణుబొందినయంత ర । క్షణము సేయు
సరగఁజనుదెమ్ము శ్రీరాము । సన్నిధికిని.

లక్ష్మ—అన్నయ్యా! అవి హనుమంతుని మాటలు భయము నందుచున్న సుగ్రీవునకు ధైర్యముజెప్పుచు నాతనిని, నీసన్నిధికి దో డ్కొనివచ్చుచున్నాఁడు. (ఎదుటజూచి) అదుగో! వారిట్లే వచ్చు చున్నారు.

10 అనుబంధము.

[సుగ్రీవ హనుమంతులు ప్రవేశము]

హను—(శ్రీరామునిజూచి)

తే. గీ. రాతినాతిగఁజేయు నీ । రమ్యచరణ
కమలములకు భక్తిని నమ । స్కారములను
జేయుచుంటిని ప్రేమతోఁ । జేకొనుమిదె
రాజమార్తాండ శ్రీరామ । రామరామ.

(నమస్కరించును.)

శ్రీరా—పావని! నీకు శుభమగుఁగాక. లెమ్ము.

హను—దేవా! రామచంద్రా!

తే. గీ. రామతోడను దగిలి శ్రీ । రామకార్య
మాచరించుట యందునే । నాలసించి

నాఁడ; యిప్పుడేరీతి భూ నాథుమొగము
గాంచఁగల్గుదు నంచును మించుభీతి
బొందుకంజాత పుత్రుని బ్రోవుమయ్య.

ఈతఁడు కాలవశముచేత స్త్రీలోలుఁడై భవత్కార్యము దీర్పుటయందు జాగు జేసినాఁడు. కాని మతియొండుకాదు. ఈస్వల్పదోషమును మన్నించి యితనిని రక్షింపుము. సమస్తసేనలను నాయత్తపఱచుటకింతయాలస్యమైనది.

సుగ్రీ.—(రామునిపాదములపైఁబడి) మహాత్మా! రామచంద్రా! నాతప్పు మన్నింపుము.

తే. గీ. అలుకమానుము మదిని నా యందు నీవు
ఈశరీరము నీదంచు నెంచి; యెట్టి
యాజ్ఞనిడిన దప్పకచేసి యలరువాఁడ
రమ్యగుణసాంద్ర శ్రీరఘు రామచంద్ర.

శ్రీరా—(సుగ్రీవుని లేవనెత్తి) భానుమిత్రా! గతమునకు విచారింపకుము. లెమ్ము. మనమైత్రి కెప్పుడును భంగముగలుగదు. ఇప్పుడు నీవు సీతాన్వేషణమునుగూర్చి యొనర్చిన ప్రయత్నము లేవి?

సుగ్రీ—సమస్త ప్రదేశములయందున్న వానరవీరులను రావించితిని. పెక్కండ్రనేకదిక్కులకు సీతాన్వేషణమునకై బంపితిని. సుషేణ, వినత, శతబలులను వానరప్రముఖుల నాయాస్థలములకు బంపితిని.

శ్రీరా—ఇఁక నొకదక్షిణ దిక్కుమాత్రము దిగఁబడియున్నది. సుగ్రీవా! లంకాపురాధీశ్వరుండగు రావణుండు సీతనెత్తికొనిపోయెనని మీకు దొరకిన భూషణములను బట్టి తెలియుచున్నదికదా. ఆలంక దక్షిణదిశయందున్నది. కావున నచ్చటకేగుటకు జవసత్వంబులు గలిగి

దనుజులమాయల నెఱిఁగిన వానరవీరులను బంపవలయును. ఇంకుల నుగూర్చి యాలోచింపుము.

హను—(సంతోషముతో) రామచంద్రా! రఘుకులసాంద్రా! నేనావైపుఁకుఁబోయి జగన్మాతయగు సీతనువెదకి యామె సేమంబు నీకుఁదెలిపెదను.

ఉ. వారిధియడ్డమైనను స । పర్వవిరోధులు నడ్డగించినన్
ధీరత లంకఁజొచ్చి కడు । దాపును రూపునహించి యప్పురిన్
సారసలోచనన్ జనక । జాతనునారసివచ్చెదన్ దృఢిన్
శ్రీరఘురామచంద్ర నృప । శేఖర నాకనుజ్ఞనీయుమా.

చం. దనుజులమాయలన్నియును । దప్పకయారయువాఁడ జానకీ
వనితను జూచువాఁడ బల । వంతులదైత్యుల గూల్చువాఁడ మా
జననిశుభంబు నీకుఁ గడు । సంతసమేర్పడ జెప్పువాఁడ; నీ
మనము ముదంబు నందగను । మాకఁ జేసెద నన్నుఁబంపుమా.

దేవా! నీకృపావిశేషంబున జతుర్దశ భువనంబులును నవసరము య్యేనేని తిరిగి జగన్మాతయగు సీతామహాదేవిని శోధించి యామెసే మంబు మీకెఱింగించెద. ఇంతియేగాక లంకయందున్న దానవులను బలాబలంబులును మొదలగు రహస్యములన్నియు గనుఁగొనివచ్చెద. నాకనుజ్ఞనిమ్ము.

శ్రీరా—(తనలో) ఈహనుమంతుఁడు సామాన్యుఁడుకాఁడు. ఈ శ్వరప్రసాద సంజనితుఁడు. సకలశాస్త్రవిద్యాపారంగతుఁడు. నవవ్యా కరణవేత్త. భవిష్యద్బ్రహ్మ. అసమాన బలపరాక్రమవంతుఁడు. ఈత నివలన గార్యము జక్కనగును.

సుగ్రీ—(రామునిజూచి) దేవా! హనుమంతు నికార్యమునం దు నియోగించుట మంచిదని నాయభిప్రాయము. మహాత్మా! హాతును

తెలియని మాయలు లేవు. అందులో గామరూపి. ఈతనికి సాధ్యము గాని పని యొక్కటియు లేదు.

శ్రీరా.— మంచిది. నాకును నట్లే తోచుచున్నది.

హను— కృతార్థుఁడనగుదును. రామా! శీఘ్రముగా ననుజ్ఞ యిమ్ము. సీతామహాదేవి నన్వేషించుటకు నాచిత్తము తత్తరమందుచున్నది.

చం. దనుజపురంబుఁజొచ్చి యట దానవవీరుల నుక్కడంచి శ్రీ
జనకజఁగాంచి మోదమున సన్నుతిఁజూపి నామము, నీవుపై
ఘనముగ నిల్పుకొంచు త్రిజగంబులు మెచ్చునరీతి దెచ్చి నీ
మనమున నింతు మోదమును మానవనాథ కులాబ్ధిచంద్రమా.

(గంతులు వైచును)

శ్రీరా— హనుమా! నీవంతటివాఁడవే యగుదువు. ఈకార్యమును నీభుజస్కంధమునం దుంచ బెట్టుచుంటిని. నెలదినంబుల గడువులో నీవు రావలయును.

తే. గీ. కార్యభారము నీయందు గ్రాలియుండె
నెట్లు నిర్వహించెదవో యింకెట్లు దేవ
తారిపురిఁజొచ్చి జానకి నరయఁగలవో
ముదమునేరీతి గల్గఁజేయుదువో నాకు.

నీవు లంకాపురంబు బ్రవేశించి సీతనుగాంచి మాయచే దనుజబలముల సంగతిమాత్రమే యెఱింగిరమ్ము. ఒంటరివగు నీవచ్చుట నీపరాక్రమము జూపఁదలంపకుము. ఒకవేళ సీత నిన్ను నమ్మునో నమ్మదో కావున నాయుంగర మానవాలుగ జూపుము. (యుంగరమిచ్చును)

హను— (అందుకొని కన్నుల నద్దుకొని) మహాప్రసాదము దేవా! లంకాపురమున నవసరమైనచో దైత్యులను బాధించుట కనుజ్ఞ యిమ్ము.

శ్రీరా—అయ్యది యవసరమునుబట్టి నీవు యోచింపుము.

సుగ్రీ—హనుమంతా! నీవెంట నంగద జాంబవంతాదులుగూడ సహాయముగా రాగలరు. వారలనుగూడ దోడ్కొనిపొమ్ము.

హను—మంచిది. (రామునిజూచి) దేవా! అనుజ్ఞనిమ్ము.

శ్రీరా—హనుమంతా! లంకజొచ్చినప్పుడు నీవు రావణుని జూడకుండ రావని నాయభిప్రాయము. అతనిని నీవు జూచినప్పుడు నావచనంబులుగా నిట్లు పలుకుము.

హను—దేవా! ఎట్లు?

శ్రీరా—ఇట్లు,

చం. వనమునుండు నిట్లెతెటి । వంచన మన్ముల జేసి జానకిన్
గొనిజనంజాలితీవు కను । గొంటెత మ్ముని నిప్పుడైననున్
మనమున దప్పుదిద్దుకొని । తన్మొసుత దెచ్చి యొసంగు గాని ఘో
రణమున నుగ్రసాయక ప । రంపరలన్ నినుగూల్చిపుచ్చి నా
వనితను గొంచుబోయెద న । వారితవిక్రమశౌర్యమేర్పడన్.

(ఇంచుకయూరకుండి) హనుమంతా! రావణున కెట్టివిధంబున బుద్ధిచెప్పవలయునో సకలమును నీకే తెలిసియున్నది. మఱియు సీతతో నిట్లు చెప్పుము.

తే. గీ. చైత్యుచే జిక్కి తనుచు జి । త్తమ్మునందు
భయమునందంగ బోకుమీ । పడతిమిన్న
కొలదిదినములు తాళుము । లలితగతిని
వచ్చి లంకాధినాథు ద । ర్పంబడంతు.

హను—చిత్తము. (సుగ్రీవునిచూచి) సుగ్రీవా! పోయివచ్చెదను. అరుగో జాంబవదాదులుకూడ ప్రయాణసంసిద్ధులై నాకొఱకెదురు చూచుచున్నారు.

సుగ్రీ—పోయిరమ్ము. శుభమగుగాక.

॥ అనుబంధము.

హాను—జయమ్ రఘునందన!

(గంతులు వైచుచు నిష్క్రమించును)

శ్రీరా—సుగ్రీవా! రమ్ము.

(అందఱును నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.





శ్రీ

లంకాదహనము.

[సీతాన్వేషణము]

పంచమాంకము.

[లంకాపురము:—హనుమంతుడు—ప్రవేశము]

12 అనుబంధము.

హను—(తనలో)సముద్రమున కవ్వలియొడ్డున జాంబవదాదుల నిలిపివచ్చితిని. ఆస్వామిప్రభ కృపచేతను, సంపాతికటాక్షము చేతను, లంకాపురమార్గము గనుఁగొనఁజాలితిని. నాకువిఘ్నముగలిగింపఁదలంచివచ్చిన సింహికయు, సురసయును నామంబుల నెప్పునానిశాటుల నోర్చితిని. ఇప్పటికీలంకఁ జేరుకొంటిని. ఆహా! ఏమి ఈపురముయొక్క వైభవము! దేవతానగరముగూడ యింత మహావైభవముగానుండునని నాకుఁదోచదు. సర్వలోక భయంకరుండగు రావణుండు ప్రపంచమున నున్న చక్రములన్నిటిని దెచ్చి తనపురంబున నిల్పినాడని యూహింప వలసియున్నది. ఈకోటలయందము. ఈబురుజులసొంపు. ఈప్రాకారములగట్టితనము. ఈయగడ్తలయొక్క పెంపు. ఈగక్కైనను నిందు బ్రవేశించుట కసాధ్యముగదా. రామనామచింతనముచే సముద్రలంఘన మిట్లొనరించి యిందుఁ బ్రవేశించితిని. అన్యులు ప్రవేశించుటకు నిశ్చయముగా నసాధ్యమే. అదిగో చీకటిపడుచున్నది. పురము ప్రవేశించుట కిదియే తగినసమయము.

తే. గీ. నాకులము వాఁడు శ్రీరఘు నాధుదూత
యైయరుగుదెంచె వాయుజుం డౌచు నెంచి
నాకు సాయంబుసేయంగ లోకనాధు
డైన కంజాప్తు డల్లదే యస్తమించె.

ఇంక నేను పురంబులోఁ బ్రవేశించి సీతజాడల నారసెదఁగాక! (నడచుచున్నాఁడు)

[లంకిణియను రాక్షసి ప్రవేశించును.]

లంకి—(హనుమంతునిఁజూచి యట్టహాసము సేయుచు) ఎవ్వడవురా నీవు. మద్భుజబలపరిరక్షితంబైన యీలంకానగరంబును సద్దుసేయకుండఁ మెల్లగాఁ జొచ్చుచుంటివి. నిలువుము. నిన్నిప్పుడే నాకాహారముఁ జేసికొందును.

(మార్గమున కడ్డువచ్చును.)

హను—(తనలో) ఏమిదీ! ఈభయంకరాకారము. ఇయ్యది లంకాపురము రక్షింపుచుండును కాబోలు! ఇప్పుడేమిసేయుదును? దీనియార్భటములు దనుజులు విని రేని నాప్రయత్నము విఫలమగును. నెమ్మదిగా మాటలాడి దాటనెంచెదను (ప్రకాశముగా) నీవెవ్వరవు? నీపేరేమి?

లంకి—నాపేరు లంకిణియందురు. నేను పురము రావణుని యాజ్ఞఁబూని నిరంతరమును రక్షింపుచుందును. నాయాజ్ఞలేనిదే యెవ్వరును నిందుఁ బ్రవేశింప సాహసింపరు. నీవేల యిందువచ్చితివి?

హను—నేనొక వానరుండను. లంకాపురవైచిత్ర్యసందర్శనకుతూహలాయత్తచిత్తముఁన నరుదెంచితిని. అనుజ్ఞనిచ్చితివేని యించుకకాలము పురియంగలి చిత్రములన్నియుజూచి మరలిపోయెదను.

లంకి—మర్కటచేష్టలన్ని నిట్టివే. నీవెడ నగరచిత్రములజూచుటేడ? పొమ్ము పొమ్ము.

హను— నేను నిన్ను వినయపూర్వకముగా బ్రార్థించుచుంటిని. నన్ను బోనిమ్ము?

లంకి—వలనుపడదు.

హను—అట్లనా (నడుచును)

లంకి— ఏమిదీ! ఈసాహసము! నిన్ను మ్రింగివేసెదను. (పట్టుకొనును)

హను—నీతరముగాదు. (గుద్దును)

లంకి—(ముష్టిచే మరలబొడుచును)

హను—ఈదెబ్బతో నీవు చచ్చెదవు.

(గుద్దుచున్నాఁడు)

లంకి—వానరా! నన్నువిడువుము. స్త్రీని వధింపరాదు. పురిలోని కరిగి నీయిచ్చవచ్చినయట్లు విహరింపుము. వానరుని ముష్టిఘాతము నాకుతగిలినప్పుడు లంకకు వినాశకాలము ప్రాప్తించునని మున్ను విరించి నాకుపచించి యున్నాఁడు. కాలమెవ్వరు దప్పింపఁగలరు! పోయిరమ్ము.

(నిష్క్రమించును)

హను—ఇక్కడికి దీనిగర్వమడంగినది. నేనిక లంకాపురమున గల సకలప్రదేశములు నరసెదగాక! (నడచి) ఇదిగో! ఇవియన్నియు రాక్షసుల మందిరములు. ఇందు ముందు సూక్ష్మరూపినై శోధించెదను (మందిరములందుఁ బ్రవేశించి) ఇందెందును సీత గానుపించలేదు. అదిగో! దివ్య రత్న ప్ర భా భా సమానమై యనేక రాక్షసభట పరివేష్టితమై యొక్కదివ్యసౌధము రాజిల్లుచున్నది. అది రావణుని సౌధముగానోపు. ఒకవేళ రావణుండామెనందుదాచి యుంచెనేమో! అరసెదనుగాక. (సౌధంబునుబ్రవేశించి) ఆహా! ఏమిదీ! ఈదనుజస్త్రీలు మదిరాపాన మత్తచిత్తులై కొందఱు

వివస్త్రలై శయనించియున్నారు. కొందఱు దేహము తెలియక శయ్యలను విడిచియున్నారు. కొంద రొకరి నొకరు గౌగలించుకొని శయనించియున్నారు. (ఇంచుకయూరకొని) బ్రహ్మచర్య వ్రతాదీక్షారతుఁడవగు నేను యిట్టిస్త్రీయుఁ జూచి మహాపాపంబు గట్టికొంటిని గదా. (ఆలోచించి) కాదు. కాదు. నామానసము నిశ్చలమైనది. రాముని దూతనైకదా సీత వెదయవచ్చితిని. స్త్రీజనబృంద మధ్యంబునగాక యామె యెచ్చటనుండు. రామునికరుణచే నాకీ పాపమంటకుండుగాక. (మఱియొక చోటికిబోయి) ఆహా! ఏమి! ఈవైభవము.

తే. గీ. పదిశిరంబులు చేతులు ౼ పదియుగల్గి
తామ్రచుబుకసకొట్టురీతిని ౼ దల్పమందు
నొక్క వెలదితో శయనించు ౼ చుండెనితఁడె
దశముఖుండంచు మదిలోన ౼ దలచువాఁడ.

ఇట్టిమహాభోగము దేవేంద్రునకైనను నుండదు. ఈతఁడే క్రూరుండుగాకపోయినచో జతుర్దశభువన పరిపాలకుడుగా నొప్పఁగున. (పరికించి) ఈతని వద్దనున్న పడతి సీతయని తోచుచున్నది. (ఆలోచించి) పాపముశమించుగాక,

తే. గీ. రాముదేవేరి గుణసీల ౼ రమణుబాసి
వివిధభూషణాంగియగుచు ౼ వెలయగలదె
హరనిద్రాతురాలె యగునే ౼ యకటయిట్టి
తలపుతలపోయ భావంబు ౼ దగులదన్న.

ఈమె సీతకాదు. సర్వభువనైకమాతయగు నామెయెడ క్రూరిదనమూనఁడగు రావణుని సజ్జశయనించుటెడ! ఇందెక్కడను సీతగానుపించలేదు. (ఆయాస్థలముల వెదకి) గజాశ్వశాలలును, నాయుధాగారములును, వెదకితిని కాని పుణ్యచరిత్రయగు నామె యెచ్చటను గన్పడదయ్యె. ఆరావణుడామెను యెచ్చటదాచియుంచెనో, ఏమి సేయుటకు

దోచకున్నది. ఇంక నెక్కడ వెదకుదును. సీతను గాంచకుండ నేబో
యితినేని రాముండు ననుజూచి హనుమా! సీతకుశలమాయన్న నేనే
మన నేర్తును? సీతజాడ దెలియక పోవుటచే రాముండు గూలియును.
అంతట లక్ష్మణుండు కూలును. పిదప పురివార్తలనువిని భరతశత్రు
ఘ్నులు గూలుదురు. వారిమరణంబుగాంచి ముగ్గురు తల్లులును మడి
యుదురు. ఇదియంతయు జూచి సుగ్రీవాంగదులు గూలుదురు. నేనీ
యన్వేషణోద్యోగభార మేలపూనితిని? రఘుకుల కపికులముల నాశ
మునకే కాబోలు, నేనిప్పుడు సీతజాడనరయక కిష్కింధకుబోయినచో
నిట్లుసంభవించును. కావున నేనిచ్చటనే మరణించినచో బాగుండును.
(ఆలోచించి) ఛీ! బలవన్మరణము మిగుల పాపముగదా! (ఎదుటజూ
చి) అదిగో! ఈప్రక్కనుండి యొకస్త్రీ యార్తరవము వినవచ్చుచు
న్నది. అదియేమైయుండునో జూచెదగాక. (నడచుచున్నాడు)

[ఉద్యానవనము:—నశోకవనమున రాక్షసస్త్రీ పరివేష్టితయై
సీతప్రవేశము]

13 అనుబంధము.

సీత—(తనలో విచారముతో) హా రఘుకులచంద్రా! రామ
చంద్రా!

తే. గీ. హరిణమును దెచ్చుటకు మీర లరుగినాండు
రావణుడునన్ను వంచించి రథముపైన
బెట్టుకొని తెచ్చి యిచ్చటం బెట్టినాండు
కటకటా యేమిసేతు నాకర్మగతికి.

అయ్యో! ప్రాణేశ్వరా! నీయిల్లాలనగు నన్నొక్క మృక్కడి
రక్కసుండు గొనిపోవ నీవుసహించుట ధర్మమగునా. లక్ష్మణా! నీవు
నాడన్నగారి జాడ నరయనవసరములేదని చెప్ప నేనువినక నిన్ను
దూషించి పంపితిని తత్ఫలంబను భవించితిని. ఆకోపము నిప్పుడు మ

నంబున బెట్టుకొనక యగ్రజునితో వచ్చి నన్ను రక్షింపుము. (రాముని యుద్దేశించి) నేటికారుమాసములయినది. రావణుడు నాకిడిన గడువు రేపటితోఁ దీఱును. తెల్లవారిన నాతఁడు నను జంపును. నాగతి యే మగునో ?

హను—(పరివేశించి) ఈమెయే సీతామహాదేవి, అందుకు సందేహము లేదు. ఆనాడు ఋష్యమూకగిరియందు వస్త్రములుగట్టి పార వైచిన గుడ్డమూటయు నీమె ధరించిన చీరయు నొక్కవిధమున నున్నవి. ఆహా! ఏమినా భాగ్యము !

తే. గీ. క్ష్మాసుతనుజూచు భాగ్యమ్ము గాంచినాఁడ
మించుముదమును గపిపతికి నించువాఁడ
భానుపుత్రుని మెప్పొంది వరలువాఁడ
కలరె ననుబోలు ధన్యులు క్ష్మాతలమున.

అక్కటా ! ఈమె వాక్యములు నాకు మిగులజాలిని బుట్టించుచు న్నవి. ఆహా ! అయోనిజయై పుట్టి జనకరాజునకు గూతురై శ్రీరా మునకు భార్యయై మహాసాధ్వియనఁ జెల్లిన యీసీతకు యరణ్యవాస మును దైత్యపురవాసమును బ్రహ్మవ్రాసి పెట్టెను. ఎవరు చేసికొన్న ఖర్మము వారనుభవింపక తప్పదు. (ఇంచుక యూరకొని) నేనిప్పుడు సూక్ష్మరూపమున నీవృక్షమెక్కి డాగియుండి యీదనుజస్త్రీలు గృహ ములకరిగిన తరువాత నీమెతో భాషించెదనుగాక. (వృక్షము నెక్కును)

ఏకజట—(సీతనుజూచి) ఏమేసీతా ! ఎంతపిలచినను మాటాడ వు. రావణుడు వచ్చువేళయైనది. నీమనస్సులో నేమి నిశ్చయించుకొం టివి ? రావణుని యభీష్టము దీర్చుట కంగీకరించెదవా ?

సీత—ఎంత సేపుమాటలాడినను నిట్టిపలుకు లేకదా ! ఏలమీ రుతొందరపడెదరు? శ్రీరామశరాంభోరాసి సత్వరమ్ముగనే లంకా పురమును ముంచగలదు.

ఏకజట—నీవింత గర్వించియుంటివేని యీతనునిన్ను విడువడు. ముల్లోక భయంకరుడగు రావణునియెడల నీబీరములు పనికిరావు. ఇంత మొండితనము పనికిరాదు. రావణుని భర్తగా పొందుట సామాన్యమని తలంచితివా యేమి?

సీత—ఇంక నీవా ప్రసంగమును గట్టిపెట్టుము.

త్రిజట—(నిద్రనుండి తొందరగా లేచి) ఏకజటా! ఊరుకొనుము. సీతజోలికి బోకుము. నేనొక కలగంటి.

ఏక—నీవెప్పుడును నాకలవచ్చింది యీకలవచ్చింది అని చెప్పుచుయుందువు. ఏమిటాకల?

త్రిజట—కలయనగా కలగాదు. సీతను వెదకుట కొక కోతివచ్చి సీతనుజూచి లంకాపురమెల్ల దహించి రామునకు సీతవార్తను దెల్పినట్లును, రాముడు వానరబలముతో నంకివచ్చి దైత్యనాశనము చేసి సీతను గొనిపోయినట్లును కలగంటిని.

హను—(తనలో) ఈనిశాటిమాత్రము సాధుగుణశీలయైయుండునోపు. ఈమె కలగాంచినట్లు కోతినగు నేనిచ్చటనే యున్నాడనుగదా.

సీత—(తనలో) ఏమికారణమోగాని నాయెడమకన్నదరుచున్నది.

[తెరలో కలకలము]

హను—(తనలో) అహుగో! రావణుడు కాబోలు వచ్చుచున్నాడు. కానిమ్ము. వాడేమిభాషించునో చూచెదగాక.

ఏక—త్రిజటా! దానవేంద్రుడు వచ్చుచున్నాడు.

సీత—(తనలో) దురాత్ముడరుదెంచుచున్నాడు. వీడిప్పుడు నన్నేమిసేయునోగదా. నాశరీరము కంపమెత్తుచున్నది. కానిమ్ము. ప్రాణేశ్వరపాదచింతనపరనైన నా కెట్టిముప్పును వాటిల్లకుండునుగాక.

హను—(తనలో) నిశ్చయముగా నీకెట్టి ముప్పునురాదు. అయినను రామదూతయగు హనుమంతు డెదుటనే యున్నాడు.

[రావణుడు ప్రవేశించును.]

రావ—(సీతనుజూచి) నేనుతప్పక నాయభీష్టముదీర్చెదవని నీ ముఖకమలము సూచింపుచున్నది.

14. అనుబంధము.

సీత—హా! రఘునందనా! రామచంద్రా!

రావ—ఇంకను నారాముని మీఁద దలంచెదవు?

తే. గీ. అడవియందున దమ్ముతో నాకులలము
దినుచు జరియించురాముని మనమునందు
దలచెదేటికి యాతఁడు దగడునీకు
భర్తగాయుండ నమ్ముమా భాసురాంగి.

ఇంక నారామునిపై భ్రాంతివిడిచి బలపరాక్రమ శౌర్యముల చేత ముల్లోకములను గంపింపజేయు నాయభీష్టముతీర్పుము.

తే. గీ. ఊడిగంబులు సేయింతు నువిదనీకు
దనుజకాంతలచేతను తప్పకుండ
పట్టపుందేవివైనీవు వరలగలవు
నన్నుఁజేబట్టి మించుమా కోమలాంగి.

హను—(తనలో) వీనికివినాశకాలము ప్రాప్తించినది.

రావ—తే. గీ. రావణునిచేత దేఁబడ్డ రమణియిట్లు
వనమునందు దుఃఖింపుచు వరలరాదు
నాదుహితులెల్ల దీనికి నవ్వుచుండ్రి
రమ్ముకామినీ నామంది రమ్ముజేర.

అప్పుడు నీవు సకలసౌఖ్యములను బొందఁగలవు. నిన్ను నేను

గాసి నొందఁ జేయుచుంటివని దనుజులందఱును నన్ను నిందింపుచున్నా రు. ఈనిందాభరంబు తొలంగించుకొనుటకు నీకృపదప్ప వేరుమార్గ ము లేదు. (ఇంచుకయూరకుండి) పదిమాటల కొక్కమాటయైనను బ త్యుత్తరమీయవేల ? జెప్పుటకు సిగ్గుగానున్నదా ?

హను—(తనలో) సంధిజ్వరపీడితుడిట్లే వాగుచుండును. ఇప్ప ట్లవీని శిరంబులు బగులగొట్టిన బాగుండునుగదా అయినను, రామాజ్ఞ లేదు.

రావ— తే. గీ రాముడరుదెంచునంచును ॥ రామనీవు
భయమునందగాబోకుమీ ॥ భావమందు
వానివలన నెక్కింతయు ॥ భయము లేదు
సంశయింపకనన్ గూడు ॥ సారసాక్షి.

ఇంక నీవీజన్మమున రాముని జూడజాలవు. నానగరంబుబ్రవేశిం చుట కెట్టి వారికిని సాధ్యముగాదు. ఒకవేళ వచ్చునేయనితలంతువు. అట్లయిన మాత్రమేమిభయము ? రణమున నాచే గూలినాడనియే తలం పుము. ఈవిషయమున నీవేమియు సంశయింపవలదు. వచ్చెడివాడేని యీపాటికే వచ్చియుండును. పోయిన దేచాలునని యూరకుండె ను. అట్టివానితో నీవేమి కాపురము చేసి సౌఖ్యపడెదవు ?

15 అనుబంధము.

సీత—(తనలో) వీడంతకంతకు కఠినముగాఁ బ్రేలుచున్నాఁడు. వీనితో సంభాషించుట తగదు గాన యీగడ్డిపోచనడ్డమిడి మాటలా డెదను. (గడ్డిపోచనడ్డమువైచి) ఓరీ ! దుర్మదాంధా ! ఏలరానోటికి వ చ్చినట్లు ప్రేలెదవు ? మహాసాధ్వీశిరోమణినగు నేనుభగవత్స్వరూపుం డగుశ్రీరాముని మానసపీఠమునసనిల్పి స్మరించెదనుగాని నన్యులనామ మునైన దలంపను. కన్నులతో నైనజూడను. నీవు గాముసమీపించు టం జేసి నన్నిట్లు హెచ్చుహింసలు పెట్టుచుంటివి. పరదారనగు నన్ను దె

చ్చుట పాపమని నీకు దోచ లేదు. స్వవిషయము నీకిట్టిపాటుసంభవించి యున్నచో నీచిత్తమెట్లుండునో ! రామునిపరాక్రమవిక్రమంబులు నీవెఱుంగక యిట్లుబల్కుచుంటివి. ఆనాఁడు రాముఁడు లేకుండుటంజేసి నీవు నన్ను దోఁడితెచ్చితివి కాని లేకున్నచో నీవీపాటికియమునివీటికతిథివయ్యే యుందువు. క్రూరుఁడా! నీవుబ్రహ్మకులసంజాతుఁడవు. సమస్తవేదములను శాస్త్రములను జదివితివి. పరదారాపహరణము ధర్మమని యెచ్చట జెప్పబడియున్నది. ? (ఇంచుకయూరకొని) జరిగినదేమోజరిగినది. ఇప్పుడైనను నీవు బ్రదుకదలంచితివేని నన్ను రామునకర్పించి సుఖంపుము.

హను—(తనలో) కుండ బ్రద్దలుగొట్టినట్లీమె యీతనికిప్రత్యుత్తరమిచ్చినది.

రావ—(తనలో) భయపెట్టిచూచి గాని యీమె నాయభీష్టము దీర్పదు. (ప్రకాశముగా)

16 అనుబంధము.

రాముని పరాక్రమము చెప్పి నన్నుభయపెట్టకుము. అట్టిరాములు పదియారువేలమంది వచ్చినను నన్ను రణమున దాకజాలరు. సామవాక్యములచేత నీమనసు మెత్తపడునేమోయని యూహించితిని. అందులకు నీవంగీకరింపకుంటివి. ఇంక నీయెడల కరుణబూనరాదు. (కౌగలించుకొనబోవును.)

సీత—ఓరీ ! దూరముగా నుండుము. నీదుండగములుజూచి నిన్ను భస్మముచేయుటకు నాశాపవాక్యములే చాలునుగాని పతియాజ్ఞ లేకపోవుటచే బ్రతికిపోయితివి.

హను—(తనలో) తల్లీ ! నీవంతటి సాధ్వవేయగుదువు.

రావ—(తనలో) ఇప్పట్టున నీమెవిషయమై తొందర పడరాదు. ప్రస్తుతమిట్లు చెప్పిపోయెదగాక. (సీతతో) సీతా ! ఇంక నీకు రెండు

నెలలు గడువిచ్చితిని. ఈలోపుగ నీయంతట నీవు నన్ను వరియింపక యుంటివేని నీశరీరము దనుజకాంతల కాహారముగాఁ జేసెదను.

(నిష్క్రమించును)

17 అనుబంధము.

సీత—(విచారముతో) ఆహా! ఈదనుజుండు నాయెడల నెంత కఠినత్వము దాల్చినాఁడు. అయ్యో! నేనెట్టి కడగండ్లఁగుడుచుచు నెంతకాలము జీవింపగలను. ఇంక బ్రాణములు బాసి సుఖించుటయే మేలుగా నాకుదోచుచున్నది. (రాముని యుద్దేశించి) ప్రాణేశ్వరా! రామచంద్రా! నన్ను రక్షింప నింతవఱకున్ను రానైతివి. నావార్త నీకెవ్వరైన దెలిపిరో లేదో. ఇంతవఱకును నీవరుదెంతువేమోయని ప్రాణములు శరీరమునుండి పోకుండ బట్టియుంచితిని. ఇంకజీవించుట కష్టమని తలంచి నీనామస్మరణము గావింపుచు జీవముల బాయుచుంటి. ముందుజన్మమునకును నాకు నీవేభర్తవగుదువుగాక.

హను— (తొందరగా వృక్షమునుండిదిగి)

18 అనుబంధము.

తే. గీ. రామభూనేత దూతనై ♦ రమణినిను
జూడ లరయంగవచ్చితి ♦ సంతసమున
కేసరికి నాత్మజుండ సు ♦ గ్రీవసఖుఁడ
హనుమదాఖ్యను జగమున ♦ నలరువాఁడ.

సీత—ఓరీ! మాయరావణా! నన్నేల వంచించెదవు? ప్రాణములు బాయనున్నదానితో నేల యీమాటలు. ఛీ! అవతలకుబొమ్ము.

హను—తల్లీ! నేను నిజముగా రామునిపంపున వచ్చినవాడనే. నన్ను గూర్చి నీవు సందియము నందకుము. నీపాదసాక్షిగ నేను హనుమంతుఁడను. ఇంతవఱకును నేనీవృక్షాగ్రమున నుండి రావణుని పలుకులువింటిని. నీదర్శనము సేయుటకు దగిన కాలమునకై నిరీక్షించి

యుండి యిప్పుడు నీమ్రోల నిలచితిని. అమ్మా! నన్ను విశ్వసింపుము. నిన్ను రావణుండు గొనివచ్చిన తరువాత, రాముండు లక్ష్మణునితోఁ బర్ణశాలకు వచ్చి నిన్ను గానక మహాదుఃఖ సాగరమున మునిగి భవదన్వేషణార్థమై సకలగిరులను నరణ్యములను వెదకి యెక్కడనుగానక తుదకు కిష్కింధకు వచ్చెను. అక్కడ సుగ్రీవుడను ప్లవంగజేసతో స్నేహము జేసికొని యాతని యగ్రజుండైన వాలినిగూల్చి వనచరరాజ్యమునకు సుగ్రీవు నభిషిక్తుఁ జేసెను. నిన్నన్వేషించుటకు బెక్కుమంది కపులను ననేక దిక్కులకు బంపినాడు. నేను శ్రీరామకరుణచే సముద్రలంఘన మాచరించి యిందుఁ బ్రవేశించి రాత్రియంతయు రావణాది దనుజాంతఃపురముల వెదకి తుదకిక్కడ నిన్ను జూచు భాగ్యముగంటిని. శ్రీరాముండాతని తమ్ముడగు లక్ష్మణునితోఁ గుశలముగ నున్నవాఁడు.

సీత—(తనలో) నిశ్చయముగా నితఁడు రామదూతయే. (ప్రకాశముగా) హనుమా! నాకై నీవు మిగుల శ్రమపడితివి. నీమేలును నేను మఱవజాలను. నాస్థితియంతయు నీవు కనుగొంటివికదా. ఇదియంతయు నాథునకు దెలుపుభారము నీదైయున్నది.

హను—తల్లీ! రామభూవిభుండిచ్చిన యానవాలు. (యుంగరమిచ్చును)

సీత—(ఉంగరము నందుకొని కన్నుల నద్దుకొని) ఈయుంగరముఁజూడ రాముని జూచినట్లేయున్నది. ముద్దుటుంగరమా! నాథుని సేమవార్తఁ దెలుపవచ్చితివా!

హను—అమ్మా! నీవింకఁ జింతింపవలదు. నేను సత్వరముగ బోయి రామునకీవార్త దెలుపుదును. ఆతఁడును సత్వరముగనే కపిబలములతోఁ జనుదెంచి రావణుని పుత్రామాత్యభృత్యాదివర్గముతోఁ దునిమి నిన్ను దోడ్కొనిపోఁగలఁడు. అంతవఱకును నిబ్బరము బట్టుము. తల్లీ! ఇంక నాకనుజ్ఞయిమ్ము. నేను సత్వరముగ కిష్కింధ జేరుకొనవలయును.

19 అనుబంధము.

సీత—హనుమా! నాథునితో నావాక్యములుగానిట్లుపలుకుము.

తే. గీ. దశముఖుఁడు రెండుమాసముల్ తడవుయిచ్చె
నద్రిదాటిన పిదప నన్నవనియందు
జంపునట గాన వేవచ్చి సంగరమున
వాని జెండాడి నన్నుగాపాడఁగును.

మరియు లక్ష్మణునితో నేనన్నమాటలను మనంబున బెట్టికొనక రామునితో నేతెంచు మనుము. నాయుంగరము రామున కాన్వాలుగానిమ్ము.

హను—(అందుకొని) జ. సీ. సెలవ్వదీసికొందును. క్షుద్బాధ దీర్చుకొనుట కీవనమున ఫలములుదింకునా?

సీత—దైత్యులేమి సేయుదురో! ఆభయము లేకున్నచో నీ యిష్టము.

హను—ఇక నేఁగిరిగెదను. రామ శ్రీరామ.

(నిష్క్రమించును)

20 అనుబంధము.

రావణుని సభాభవనము.

[రావణుఁడు, విభీషణుఁడు, ఇంద్రజిత్తు, ధూమ్రాక్ష,
విరూపాక్ష, మందపాలకులు ప్రవేశము.]

రావ—సభనంకజూచి (ప్రకాశముగా)

21 అనుబంధము

ఆ ఏమి యీఅద్భుతము! సర్వసురాసుర కిన్నరఖేచరగరుడ గంధర్వయక్షపన్నగ నాయకులెల్లరు యుల్లంబున తల్లడబను నాధాటి విని. యీహీనుఁడగు వానరుండు సర్భితిని యించుకయు గొంకుజంకు

లేక లంకఁ బ్రవేశించుట యేగాక పంకముతో రంకెలు వేయుచు వనం బంతయు పాడుజేసి యక్షకుమారునిఁ బింకముడచి వధించినాఁడట.

విప్ర—మహాప్రభూ! బ్రహ్మవిష్ణుమహేశ్వరులలో నెవ్వరో యొక్కరు వానరరూపము దాల్చి యిచ్చట కరుదెంచిరని దోఁచుచున్న యది గాని యీతఁడు నిజముగు వానరుఁడు కాఁడు.

ధూమ్ర—దేవా! యీతని వాక్యములు నమ్మతగినవి వలయునిక.

ఉ. వానరుఁ డొక్కరుండు నవలీలగ వార్ధిని దాఁటివచ్చి; య
మ్మానినిఁ గాంచి యింతయును మానక లేక వనంబుఁ జొచ్చియుం
దానవపుంగవుల్ వినక ధ్వంసము జేయుచు నక్షయుం భవ
త్సూనుని జంపినట్టి యనుచు న్దయ చ్చెగ నెంతయు బుట్ట జేసెనిక్.

విరూ—రాక్షసేశ్వరా! యీవానరుని వైఖరింబట్టి చూడ భగవదాంశ సంభూతుండని తోఁచుచున్నయది.

రావ—ధూమ్రాక్ష విరూపాక్ష విప్రజిత్తులారా! ఈసర్వ ప్రపంచము నెవ్వరైనను సరే నాచేఁ బరాజితులు కాదగినవారే (ఒకవైపుచూచి) యేమిరా యీమూర్ఖాటములు.

మంద—మహాప్రభో! పాశబద్ధుఁడైన వానరునిం బట్టి కొందరు రాక్షసులు దేవరదర్శనమునకు వచ్చుచున్నారు.

[హనుమంతునితో రాక్షసులు ప్రవేశించుచున్నారు.]

హను—(రావణునిఁ జూచి కన్నుచికిలించి నవ్వును.)

రాక్ష—దేవా! యీతఁడే వనభంగము గావించిన వానరుఁడు.

రావ—ఓరీక్రూరవానరా! నీవెవ్వఁడవు? ఎందుకై యేపనికై యిచ్చటకు వచ్చితివిరా.

హను—(మరల కన్నుచికిలించును.)

రావ—ఓరీ! నీకోతిచేష్టలుమాని నిజముఁ జెప్పుము లేనిచో యీకరవాలమున.

హను.—ఆఁ యేమేమి నేనా మొనడనా. ఏమిపనిమీఁద వచ్చితినా అట్లయిన చెప్పెదనాలకించెదవా యిది యంతయు తప్పక నీకు చెప్పవలసినదేనా.

రావ—ఔరా! ఏమిరా నీకింత కొవ్వు.

హను.—

ఉ. మారుతిపుత్రుఁడన్ వినుము । మానవనాథు సుబంటనిట్టు నే
తారమణీ శిరోమణినిఁ । దద్దయుగాంచగవచ్చి యీవనిం
పారఁగఁగాంచి వార్తలను । సంచితలీలను దెల్పి వచ్చుచో
గ్రూరుల దైత్యుల న్సురసి । గొంకక భంగము జేసితిన్ వసిన్.

అదియునుంగాక నిన్నెట్లయినంజూచు వేడుకతోడనూహించి వనభంగాదికృత్యములు గావించితిని. అందువలన నే నిన్ను జూచితిని యింక నీకు జెప్పవలసిన దించుక గలదు చెప్పెదనాలకింపుము. నీవనేక శాస్త్రములు చదివితివి దానివలన నేనుపన్యోజనముకలదు. పరాంగనాహరణములుమహానరకకూపకబునంబడుదురని నీ వెఱుంగవా పోనిమ్ము దానికేమిగాని యీమాట వినుము.

తే. గీ. రామ భూపాలు ఘోరశ । రాగ్నిగ్రాలి
శలభగతి మాడిపోవక । సంతసమున
సీత నర్పించి భక్తితో । జేరి యతని
శరణుబొంది జీవింపు రా । కుసకులేంద్ర.

మరియు,

తే. గీ. రాఘవుండన్న సామాన్య । రాజుగాఁడు
దైత్యవంశాంతకుఁడంచు । దలచి యతని
భార్యనుగొనిపోయి మరల । పరమభక్తి
నతని కర్పించి శరణంబు । నందినయ్య.

అట్లొనరింపకుండు వేని మోసము వాటిల్లును.

రావ—రాముని పరాక్రమము మాచెంత నింతఘనముగా వర్ణింపకుము. ఆతనికి నాకును హస్తిమశకాంతములు. ఔనౌను అంత శౌర్యశాలియగుట వలననే కాబోలు తనభార్యను నాలంకనుంచిన యింతకాలమునకైన నాపై సమరమునకు రాకున్నవాఁడు.

హను—సమయము రావలయునుకదా! త్వరపడిన లాభమేమి? రాముని మహత్వమించుక జ్ఞప్తికిందెచ్చుకొనుము.

చం. అని మొననిన్ను గెల్చి చెలియంబున నిల్చినకార్తవీర్యునిం
దునిమివసుంధరన్ నృపుల మర్మదమార్చినభర్గసూనునిన్
ఘనతరతేజ నాలమున గాళ్ళపయింబడఁగాచినట్టి రా
మునిగుణధామునిన్ సుగుణ మూర్తి నెఱుంగవె దైత్యనాయకా.

మరియు,

తే. గీ. నిన్ను చంకబెట్టుకొనుచు నీరధులను
ముంచి లేవనెత్తినవాని నంచితముగ
నొక్కకోలను గూల్చెను నక్కజముగ
నట్టి రఘురాముఁ జెనకంగ నగునె నీకు.

రావ—ఓరీవానరాధమా! రామునియింతగాస్తుతించుచుంటివి.

తే. గీ. అంత బలుఁడాటచేతనే యింతికొఱకు
భానుపుత్రుని పాదము బట్టినాఁడు
పలుకులేటికి నాలంక పైకివచ్చి
నప్పుడీక్షింతు నాతని యమితబలము.

హను—నిన్ను జంపుటకు రాముఁడే నక్కఱలేదు. నేనే చాలుదును గాని రామాజ్ఞ లేక యూరకుంటిని.

రావ—ఓరీ! మర్కటా! ఏమిపేలితివిరా! క్రూరా! (ఖడ్గము నొఱనుండిదీసి హనుమంతుని మీఁదికి బోవ విభీషణుఁడు అడ్డగించును.)

విభీ—అన్నయ్యా! ఆగ్రహింపకుము.

22 అనుబంధము.

రావ—విభీషణా! నీవు ప్రతి విషయమున అడ్డుకల్పించుచు నేయుంటివి. నోటికిరానిమాటలు వదరుచున్న వీనినివిడచుట పాడిగాదు.

విభీ—అన్నయ్యా! దూతను శిక్షింపవలయును గాని వధింప ధర్మముగాదు. ఇప్పటికైన యీరామభూనేత దూతనుండలచి రాముని మహాత్త్వం బూహించుకొనుము.

రావ—విభీషణా! ఏమంటివి.

మ. సురలన్ సృక్కగజేసిఁ దేవవిభుఁ హెచ్చుల్ మ్రగ్గగాజేసి ఖే
చరగంధర్వమునిప్రకాండముల ముచ్చుల్ మాపిదోస్శక్తిచే
మరుదాకాశజలాగ్ని పృథ్వులను గుమ్మంబందుకాపుంచు నీ
వర బాహాబలశాలికా నరుడౌకో ప్రత్యర్థియై నిచ్చటల్.

నా చెంతనా రామునిమహాత్త్వంబు గొనసాగునితలంపబోకుము.

విభీ— 23 అనుబంధము.

రావ—ఛీ! నోరుమూయుము.

హను—ఓరీ రావణా! చల్లకువచ్చి ముంతదాచనేల! వినుము. మాశ్రీరామచంద్రుడు నీతో నిట్లనమనియె.

చం. వనముననుండునట్టి తరి వంచనమున్ములజేసి జానకిన్
గొని చనజాలితీవుకడు కొంటెతనమ్మున యిప్పుడైననున్
మనమున దప్పుదిద్దుకొని తన్మసుతదెచ్చియొసంగుకానిచో
రణమున నుగ్రసాయక ప రంపరలన్ నినుగూల్చిపుచ్చినా
వనితనుగొంచుబోయెద న వారితవిక్రమశౌర్యమేర్పడన్.

ఇందుకు నీవేమిప్రత్యుత్తరమిచ్చెదవు?

రావ—నామాటగా రామునితో యిట్లనుము.

మ. దారనోవాంగనెయేమియైనఁ నటుదో ద్రోదెచ్చితిన్ జానకిన్
దరమైనన్ గొనిపొమ్ము సంగరములో దర్పంబు జూపించి; భీ
కరసేలన్ ననుదాకగా వెలిపుగ ల్గన్ బొమ్ము; వేయేల; సం
గరమున్ జేయగ లేనివారియెడనే గారుణ్యమున్ బూనెదన్.

(తనలో) వీనికేదయినా పరాభవము జేసి వదలవలయును (ప్రకాశముగా) ఓరీ భటులారా! ఈవానరుని వాలమునకు తైలవస్త్రములుజుట్టి అగ్నిబెట్టి వదలుడు. (నిష్క్రమించును.)

హను—(తనలో) శ్రీరాముని దయచేత హవ్యవాహనుడు నన్నేమియు సేయకుండుగాక. ఇప్పటిదియును నొకందుకు బాగుగనేయున్నది. ఈమంటలతోఁ లంకాపుర మంతయు దగులబెట్టెదను.

[దనుజులు హనుమంతునితోకకు గుడ్డలుజుట్టి యగ్నిబెట్టుదురు.]


హను—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి)

శా. లంకంజొచ్చితి గానుపంపునను నాహ్లాదంబుతో సీత నా
తంకంబేమియు లేక చూచి వనవిధ్వంసంబు గావించి ని
శ్శంకం దైత్యులగూల్చి యీపురవరంబున్ చండాగ్ని పాల్జేసి నా
నింకన్ రాముసకిన్ వచించుటకునై నేనేగెదన్ వేగమే.

(నిష్క్రమించును.)

24 అనుబంధము.

ఇది పంచమాంకము. సంపూర్ణము.



[నాటకప్రారంభమున సమాజికులందరు కలిసి తెలిలో
పాడెడిప్రార్థనపాట]

1 వ అనుబంధము.

యమునాకళ్యాణిరాగం - ఏకతాళం.

ప॥ శ్రీగిరివరకరుణాకరశితవరధరా

అ॥ ప॥ నాగభూషణ । భక్తపోషణ । నగజాతమనోరమణ శ్రీగి॥
యోగీంద్రహృద్పద్మవిహారాసుధీరఓకరిచర్మాంబరధరశంకరా
సాగిలిమ్రొక్కి । వేడుచుంటిమీ । సమాజమును । సదాబ్రో
వగ॥ శ్రీగి॥

2 అనుబంధము.

[సీత అగుపడలేదని లక్ష్మణునితో చెప్పెడిపాట]

బేహాగ్ రాగం - ఏకతాళం.

ప॥ వినుమయ్యలక్ష్మణా । యింతెందరసినమనజానకి జాడగనబడదే॥

అ॥ ప॥ గనగానేడేలనె నామనము న । కారణముగ విచారముసం
బడెయనుజన్మ॥ విను॥

నన్వేషించుచు యీవనమున నలుదెసలయందు ద్రిమ్మరు
చుండెనె

నెన్నకూరరాకుసుడెవ్వడైన నిర్భీతినిగొని చనెమెనో దెలియదు
మనకు। జనక । జాత్మ । యెటులగను బహుహాయియీవనిన్॥ విను॥

3 అనుబంధము.

[లక్ష్మణుడు పాడెడిపాట.]

కన్నడరాగం - ఏకతాళం.

ప॥ అన్నా సకలగుణసంపన్నా ॥ అన్నా॥

అ॥ ప॥ నిన్నేమని నేనూరడింతు ధరనీ వెరుగని దేముగ్నది నెన్నగ॥ అన్నా॥
మన్నింపుము నావిన్నపంబు మనశక్తికొలదియీవనవాసాంతంబు
లన్నియు సన్న్యసించి పిమ్మటనాలోచింతము కర్తవ్యంబున్॥
అన్నా॥

---

4 అనుబంధము.

[రాముడు విచారముతో పాడెడిపాట.]

సాం॥ ముఖారిరాగం - ఆదితాళం.

ప॥ హానాబహిఃప్రాణమా । నాపాలిభాగ్యమా॥
అ॥ ప॥ యీనాటికి మనకీవనసీమను యెడబాటున్ ఘటిలెంచెనా
దుర్విధి॥ హానా॥

నే । నేమని । నిన్నువిడనాడి । జీవింతున్
జానకినీ । జూడను నే । కిరణిసినిక । నరయుదహా ।
మానసమునదన్ దలచి తలంచి శోకించుచుయెంత గాసిలు
చుంటివో॥హానా॥

---

5 అనుబంధము.

[లక్ష్మణుడు హనుమంతునితో తమ చరిత్రి చెప్పెడిపాట.]

కాఫీరాగం - ఏకతాళం.

ప॥ హనుమంతా విను మాచరితంబును దెల్పెద దశరథరాజ
నందనుల మేమిర్వురమరయన్॥

అ. ప. అనుజుడౌను నాకీ శ్రీరాముండు
జనకునిసత్యము జరుపగజాయా । సహితుండై యీవనికరుదెం
చగను
దనుజుండు కడుమాయన్ । మావదెసన్ । గొనిచనియెన్ ॥ హను॥

---

6 అనుబంధము.

[వాలితో తార యుద్ధమునకు వెళ్లవలదని చెప్పెడి పాట.]

ముఖారిరాగం - ఆదితాళం.

ప. నామాటవినర యాలింపుము నాప్రాణనాయకా

అ॥ ప॥ నామాటంబున। యేలనోకమా। వెరపుదయించెరా. అకారణముగ
ప్రేమతో నామాటవిందో ప్రియకర అని యొసర్పకుమా
రామలక్ష్మణులాతని చెంతరా యుండుటచేగద మరల అనికిరా
మీమ్మరమ్మనె భానుజుండు। మేటిధైర్యము లేదురా॥ నామాటవినర॥

7 అనుబంధము.

[రాముడు సీతనుగురించి విచారముతో పాడెడి పాట]

ఫరజురాగం - ఆదితాళం.

ప॥ అయోధ్యాప్రాణేశ్వరి। నారీ। సుకుమారీజనకసుమారి॥ అయోధ్యా॥

అ॥ ప॥ ఎయ్యెడవినినిను సిక్కితినీవతిదుష్టుండగు దశకంఠునుమాయను
చయ్యననినుగొని చననవిని విచారసాగర నిమగ్నుడనైతిని॥ అయోధ్యా॥
అయ్యెడనాకై యెంతచింతించుచు అడలుచుంటివో హాప్రాణ
సఖి॥ అయోధ్యా॥

8 అనుబంధము.

[సుగ్రీవుడు పాడెడి పాట.]

భైరవిరాగం - ఆదితాళం.

ప॥ వందనంబుసుమిత్రాపుత్రా। లక్ష్మణాభిఖ్యసద్గుణపవిత్రా॥ వందన॥

అ॥ ప॥ సుందరవదనారవిందా నేనేసుగుణచూడ మీయెడల నే నప
రాధనిగాపుమా॥ వందన॥

డెందమునందు నాయందు సుంతయైన క్రోధముంచక నన్ను
మన్నింపగా వేడెదర్ ॥ వంద॥

9 అనుబంధము

[రాముడు పాడెడి పాట]

హిం॥ తోడిరాగం - ఏకతాళం.

ప॥ అనుజన్మావిను మాలోచింపగ భానుజుండు మనమెడలన్

అ॥ ప॥ ఘనభక్తి తత్పరుండై యిజరించి । కార్యముగడచెనుగదా యని
దలచి

మానదగుకార్యము । మఱచియుంటను। మగువలతో సల్లాపము
లాడుచు

నున్నవాడనివిన్నవాడ లే।కున్న రాముండు నేమనదరికి॥అనుజన్మా॥

10 అనుబంధము.

[హనుమంతుడు పాడెడి పాట]

శుద్ధసావేరిరాగం - ఆదితాళం.

ప॥ రామామునిజనహృద్రంజననామా । రవికులాంబుధి పూర్ణ
సోమా॥ రామా॥

అ॥ ప॥ యీమహిందుష్టుల దుష్టశిక్షణ । శిష్టరక్షణకెబుట్టిన శ్రీసీతా
నామనమనయము నీపావనతర।నామస్మరణముసల్పగజొన్పుము
నీమముతో నీసుందరపదారవిందములన్ భజియింపగబ్రోవుము॥

11 అనుబంధము.

[హనుమంతుఁడు పాడెడి పాట]

కాంభోజిరాగం - ఏకతాళము.

ప॥ రామరామ శ్రీసీతా । రామమనోభిరామా

అ॥ ప॥ రామాపావననామా । రమ్యసద్గుణధామా
నీమముననే నామనమున । నినుధ్యానింతును రా
ఓమహానుభావా నమోస్తునమోదేవా॥ రామ॥

12 అనుబంధము.

[హనుమంతుఁడు పాడెడి పాట]

పీలువారాగం - ఏకతాళం.

ప॥ రామ । రామ । రామ । జగధభి । రామ । శ్రీరామా
రామా నీమహిమను నెరుగకగద । రామామణి శ్రీసీతా
రామను రావణుఁడు తనమాయను
రామా రామా యనిభోరున దుఃఖించుచుండగొనిచనియెకూరుఁడై॥

13 అనుబంధము.

[అశోకవనమున సీత పాడెడి పాట]

హిందోళిరాగం - ఆదితాళం.

ప॥ యెందుంటివోప్రాణేశా । రామా । రామా ॥ యెం॥

అ॥ ప॥ సుందరవదనారవిందా । మిముజూడక । నాకెటులక । ఘటి
యించుక॥ యెందు॥
డెందమందునన్నుగూర్చి । యెంతచింత నొందితివో నావార్త ।
మీకెటులదెలియునో॥ యెం॥

14 అనుబంధము.

[రావణుడు పాడెడి పాట]

మోహనరాగం _ ఏకతాళం.

ప॥ నారి। సొగసగువయ్యారీ । నవలావణ్యాకారి మాయసిచేమెరయు కటారీ॥ నారి॥

అ॥ ప॥ యీరీతిని దినదినంబు ఖేదంబుననీమనంబు సారతరవి ।
చారముసను । బాల్పడగఁ జేయనేల । యీసారి
నారీ మారుబల్కకనాదుసౌఖ్యముఁ కురమ్మికఁ॥ నారీసొగసగు॥

---

15 అనుబంధము.

[శీత పాడెడి పాట]

హిం॥ తోడిరాగం _ ఆదితాళం.

ప॥ హానామనోభిరామా శ్రీరామా సుశ్యామా
హానాప్రేమపుంజమా । హానాజీవననిధానమా॥ హానా॥

అ॥ ప॥ యీనాటికిమఁ । స్నేహలతను । ద్రెంచిదుష్టుండగురావణుఁడు
నానాయిడుములుబడలంకను । ననుచెఱబెట్టెఁ త్వరగివచ్చి
దానవాధముని । ధరణిసిగూల్చి । దాసురాలనగు । ననుగొని
చనుమా॥ హానా॥

---

16 అనుబంధము.

[రావణుడు పాడెడి పాట]

మోహనరాగం _ ఏకతాళం.

ప॥ ఆలసింపక నాలోచింపుమికఁ । అవనియందునన్నుబోలు। ఘను
డెవండు । సీతా॥ ఆల॥

అ॥ ప॥ యేలనీతులఁ బల్కెదవుచాలా। యెరుగవె బేలా దానవులకుపర
స్త్రీలఁబొందుచాల ప్రీతివారికిదియె కులధర్మము
బాలయిక । సమ్మతింపో । యేలుమానా మొరవినవే॥ ఏల॥

17 అనుబంధము.

[శీత పాడెడి పాట]

భాగీశ్వరిరాగం - ఆదితాళం.

ప॥ కరుణమాలి కటకటా యో కఠినవిధీనన్ను॥

అ॥ ప॥ భరియింపలేని యిడుమలు । బడుపతినెడ బాసియనియా
స్థిరముగనానుదుట నీవులిఖయించినవ్రాతధాతా॥ కరుణ॥

18 అనుబంధము.

[హనుమంతుడు పాడెడి పాట]

బేహాగ్ రాగం - ఏకతాళం.

ప॥ వలదువలదు నామాతభూజాత సీతానీకీసాహసము

అ॥ ప॥ చలనములిడి నిశ్చలమతితోనా । చరితమువినుమాదురితము
విడుమా । రామభూనేత । దూతనుజుమ్మా॥ వలదువలదు॥
లలనసీజాడ లారసిరమ్మని లక్ష్మణాకుజుడు బంపగవచ్చితి।
కలనైననును । దనుజుండనుచుఁ । దలంపబోకుము । హను
మన్నాముడ॥ వలదు॥

19 అనుబంధము.

[శీత పాడెడి పాట]

జంఝూటిరాగం - ఏకతాళం.

ప॥ హనుమాయికజనుమా ప్రాణేశుకిటులనుమా। హను॥

అ॥ ప॥ వినునామన । విగబల్కు_ము । విశదముగను । నేమరకన్
నినువిడనాడినది మొదలు । నిద్రాహార నీరంబులు । నేనెరుగను
సాధామనామ స్మరణందక్క॥ హను॥
దనుజుడునాకింకనురెం । డునెలలుగడువిచ్చెపిదప
ననుజంపగనిశ్చయించె వయ్యోనను బ్రోవరావ॥ హను॥

20 అనుబంధము.

[హనుమంతుడు పాడెడి పాట]

కాంభోజిరాగం - ఏకతాళం.

ప॥ రామరామ । శ్రీసీతా । రామామనోభిరామా।
అ॥ ప॥ రామాపావననామా । రమ్యసద్గుణధామా॥ రామా॥
రామారామనీనామ । పారాయణామృతమె । ప్రాణాధార
పదార్థంబయ్యె।
యేమిగోరంతనాకింక । యీలంకన్ । నేనింకన్ నిశ్శంకన్
మంటబెట్టిచనెదన్॥ రామ॥

21 అనుబంధము.

[రావణుడు పాడెడి పాట]

కమాచ్ రాగం - ఏకతాళం,

ప॥ ఎన్నడు వినమే । యిట్టివినోదపు । మాటలన్ ధరన్ బుట్టి॥
అ॥ ప॥ నెన్నగ । చిన్న । వానర మేమి । మద్వనభంగము సేయుట యేమి॥ ఎన్న॥
గ్రన్ననన్ యక్షకుమారునిన్ శౌర్యధుర్యునిన్ జంపుటరయగన్
యెన్నో । విధముల । నామది । బోపుచు యేమియు దోచదు
విభీషణా॥ ఎన్న॥

22 అనుబంధము.

[విభీషణుడు పాడెడి పాట]

హిం॥ ముఖారి రాగం - ఏకతాళం.

ప॥ వినుమన్నా నాశావి న్న రాక్షసేశ్వరా రావణా॥విను॥

అ॥ ప॥ కనుగొన్నాన యింపక । కడుపాపమని వినవే ।
నీవెరుగని ధర్మములు గలదే
మనమున నీ తెలి యెడలక । కినుకను నీ । మనూదయతో॥విను॥

---

23 అనుబంధము.

[విభీషణుడు పాడెడి పాట]

హిం॥ ముఖారిరాగం - ఆదితాళం.

ప॥ రాముని ప్రభావమెరుగక యీరీతిక । బల్కుచుంటి వన్నా॥

అ॥ప॥ రాముడు సంగరభీముడు దుష్టవిరాముడు రవికులపూర్ణసోముడు
యీరాముడు జగములజనములు స్తుతించు పావననాముడు సీతారా
ముడు॥ రాము॥

నేముదమున నీ బాగుదలంచి యింతగా నొక్కివక్కాణించితి
నామాటలు నీచెవి కేలసోకవు । కామక్రోధమదంబులుపూర్తిగ
నీమనంబున నిండియుండగ । మిన్నుమన్ను నీకేలగనంబడు॥ రాము॥

---

24 అనుబంధము.

[సమాజికులందరు కలిసి పాడెడి హారతిపాట.]

బంగాళా తోడిరాగము.

ప॥ హారతి గైకొనవే జననీ॥ హారతి గైకొనవే॥

అ॥ ప॥ కారుణ్యామృతపూరితనైనమముగాపాడుముతల్లీ పార్వతీ॥ హార॥
భారతరాజ్య ప్రజలెల్లరు నొకభావముగలవారై ధీరమ । తిక
స్వ । రాజ్యము । గైకొని । తేజరిల్లగన్ బ్రోవుము కృపతో॥



ఆంధ్రనాటకములు.	
[illegible]రుమతీపరిణయం షేక్స్పియర్	0-12
సత్యహరిశ్చంద్రీయం బా॥ లు॥	1-0
[illegible] డిటో	0-14
[illegible]పాండవం అ॥ సు	0-10
[illegible] కా॥ సాం॥	1 0
[illegible] నాటకం కా॥ నా॥	1-0
[illegible] డిటో	1 0
[illegible]	1-0
[illegible]	0-8
[illegible]	0-10
[illegible]	0 12
[illegible]	0-8
[illegible]	3 4
[illegible]	1-4
[illegible]	0-8
[illegible]	1-8
[illegible] నాటకం	0-12

నవలలు.

[illegible]	1 0
[illegible]	1-0
[illegible]	1-0
[illegible]	0-12
[illegible]	0 12
[illegible]	0-12
[illegible]	0-12
[illegible]	0-12
[illegible]	0-10
[illegible]	0-8
[illegible]	0-6

నవలలు.	
మతిమంజరి	0-8
మదనగుప్తుడు	0-4
వినోదములు 1-2 భాగములు	0 8
డిటో మూడవభాగం	0-8
[illegible]చరిత్ర	0-4
[illegible]	1-8
[illegible]	1-8
[illegible]	1 8
[illegible]	1-8
[illegible]	1-8
[illegible]	1-8
[illegible]	1-8
[illegible]	1-8
[illegible]	1-0
[illegible]	1-0
[illegible]	1-0
[illegible]	0-10
[illegible]	0-4
[illegible]	0.4
[illegible]	0-8
[illegible]	0-8
[illegible]	0-6
[illegible]	0-6
[illegible]	1-0
[illegible]	0-10
[illegible]	0-12
[illegible]	0-12
[illegible]	0 10
[illegible]	1-0
తేజసింగు	0-14

ఆంధ్ర నాటకములు

గయోపాఖ్యానం చి॥ బ॥	0-8	రాణాప్రతాపసింగ్	0-12
ప్రసన్నయాదవం డిటో	0-8	కుచేలోపాఖ్యానం	0-10
పారిజాతాపహరణం డిటో	0-8	పాండవాజ్ఞాతవాసం ము॥ [illegible]	0-8
స్వప్నవాసవదత్త డిటో	0-6	సౌగంధికం	0-8
పార్వతీపరిణయం డిటో	0-6	[illegible]	1-[illegible]
కంఠాభరణం మొదలగు [illegible] నాటకం [illegible]	0-12	[illegible]	1-4
		[illegible]	1-[illegible]
స స్వతి [illegible]	1-0	[illegible]	1-[illegible]
[illegible] డిటో		[illegible]	0-[illegible]
ప్రచండ[illegible] డిటో	1-0	[illegible] డిటో	0-12
[illegible]	0-12	ప్రతాప[illegible]	1-[illegible]
[illegible]		([illegible])	
[illegible]	0-12	[illegible]	0-[illegible]
సంగీత[illegible]	0-10	[illegible]	1-[illegible]
సంగీత[illegible]	0-12	([illegible])	
సంగీత[illegible]	0-12	వై[illegible]	0-[illegible]
[illegible]	0-12	హాస్య[illegible]	0-8
[illegible]	1-0	[illegible]	0-10
[illegible]	0-12	[illegible]	0-12
[illegible]	0-12	సంగీత[illegible]	0-12
[illegible] అభిమన్యు	1-0	[illegible]	0-12
[illegible]		ప్రభావతీప్రద్యుమ్నం	1-0
సంగీతసత్యహరిశ్చంద్ర	0-12	సుభద్రా[illegible]	0-12
సంగీత[illegible]పాసం	0-12	ప్రసన్న[illegible]	0-12
[illegible]విజయం [illegible]	1-0	[illegible] డిటో	0-12

పుస్తకములు కొనువారికి [illegible] భరింపవలెను.

కలయువారు:— [illegible] సుబ్బారావు, [illegible],

[illegible]

